
మనసులోమాట
KANCHARLA

అమరావతి

| | | |
|---|---|---|
| ఎన్టీఆర్ | పల్నాడు | కృష్ణ |
| గుంటూరు | బాపట్ల | ప్రకాశం |

శనివారం 11 జూలై 2026 పేజీలు 16


# మంత్రులపై సిఎం చంద్రబాబు అసంతృప్తి..?!



- పవన్‌కళ్యాన్‌పై విమర్శలకు కౌంటర్‌ఎందుకు ఇవ్వలేదని ప్రశ్న
- మంత్రి, జనసేన అగ్రనాయకుడు నాదెండ్లతో గంట సేపు బేటి
- అనంతరం పోలీస్ అధికారులతో చర్చించిన ముఖ్యమంత్రి
- కూటమికి డ్యామేజ్ కంట్రోల్ కు నివారణ చర్యలు

2



రాష్ట్ర రాజకీయాల్లో ప్రస్తుతం సమాచార యుద్ధం కూడా ప్రధాన పాత్ర పోషిస్తోంది. వివాదాల సమయంలో ఎవరు వేగంగా, సమర్థంగా తమ వాదనను ప్రజల్లోకి తీసుకెళ్తారన్నదే రాజకీయంగా ప్రభావం చూపే అంశంగా మారుతోంది. అందువల్ల అధికార కూటమి, ప్రతిపక్షం రెండూ తమ కమ్యూనికేషన్ వ్యూహాలను మరింత పదును పెట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈనేపథ్యంలో ప్రశ్న రావణ్ విషయంలోజనసేన ఒక్కటే రియాక్టు అవుతోన్న తరుణంలో టిడిపి నేతలు, మంత్రులు మౌనంగా ఉండటం జనసైనికులు జీర్ణించుకోలేక పోతున్నారు. ఈవిషయంలో జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పై జరుగతోన్న ప్రచారానిన టిడిపి ఖండంచడం లేదన్న భావన వ్యక్తమయింది. దీంతో ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చిందని భావిస్తున్నారు. అదే విధంగా ముఖ్యమంరతి చంద్రబాబు ఈ విషయమై రియాకుట అయ్యారు. డిప్యూటి సిఎంపై వివిధ రకాలుగా ప్రచారం జరుగతుంటే మీరేమి చేస్తున్నారని ప్రశ్నించారు. ఇప్పటి వరకు పారీట జరిగిన నష్టానికి నివారణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కాగా, ప్రతిపక్ష వైసిపి ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టడంలో సక్సెస్ అయినట్లుగా భావిస్తున్నారు.



## పల్నాడు పారిశ్రామిక ప్రగతిలో నూతన అధ్యాయం

- నరసరావుపేట గడ్డపై కేంద్ర ఆర్థిక మంత్రి వర్యుల పర్యటనకు అపూర్వ ఏర్పాట్లు!
- రూ.1,500 కోట్ల భారీ నిధుల హేమంతంతో వెనుకబడిన పల్నాడు సీమకు నూతనోత్తేజం
- ప్రజాపక్షపాతి జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా, క్రియాశీలక నేత ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబుల ఆధ్వర్యంలో సమరస్ఫూర్తితో ముందస్తు సమీక్ష



4



5

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజా దర్బార్ లక్ష్యం

ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

## చర్చి స్థలం.... కబ్జాకు ప్రయత్నం..

- అడ్డుకోవాలని అధికారులకు ఫిర్యాదుఫిర్యాదు

6





## మనసులో మాట వార్తకు స్పందించిన కారంపూడి ప్రత్యేక అధికారి ఘంటా శ్రీనివాసరెడ్డి

9

# మంత్రుల పై సీఎం చంద్రబాబు అసంతృప్తి..?!

అమరావతి బ్యూరో,
మనసులో మాట



రాష్ట్ర రాజకీయాల్లో ప్రస్తుతం సమాచార యుద్ధం కూడా ప్రధాన పాత్ర పోషిస్తోంది. వివాదాల సమయంలో ఎవరు వేగంగా, సమర్థంగా తమ వాదనను ప్రజల్లోకి తీసుకెళ్తారన్నదే రాజకీయంగా ప్రభావం చూపే అంశంగా మారుతోంది. అందువల్ల అధికార కూటమి, ప్రతిపక్షం రెండూ తమ కమ్యూనికేషన్ వ్యూహాలను మరింత పదును పెట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈనేపథ్యంలో ప్రశ్న రావణ్ విషయంలో ప్రభుత్వం ఇరుకున పడింది చెప్పవచ్చు. ఈ అంశానిన ప్రజా బాహుళ్యంలోకి తీసుకెళ్ళి ప్రభుత్వాన్ని కార్నర్ చేయడంతలో వైసిపి సక్సెస్‌గా భావిస్తున్నారు. దీనికి తోడు ప్రశ్న రావన్ విషయంతలో జనసేన ఒక్కటే రియాక్టు అవుతోన్న తరుణంలో టిడిపి నేతలు, మంత్రులు మౌనంగా ఉండటం జనసైనికులు జీర్ణించుకోలేక పోతున్నారు. ఈ విషయంలో జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పై జరుగతోన్న ప్రచారానిన టిడిపి ఖండించడం లేదన్న భావన వ్యక్తమయింది. దీంతో ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చిందని భావిస్తున్నారు. అదే విధంగా ముఖ్యమంరతి చంద్రబాబు ఈ విషయమై రియాకుట అయ్యారు. డిప్యూటి సిఎంపై వివిధ రకాలుగా ప్రచారం జరుగతుంటే మీరేమి చేస్తున్నారని ప్రశ్నించారు. ఇప్పటి వరకు పారీట జరిగిన నష్టానికి నివారణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కాగా, ప్రతిపక్ష వైసిపి ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టడంలో సక్సెస్ అయినట్లుగా భావిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వరుస వివాదాలు అధికార కూటమి,ప్రతిపక్షం మధ్య మాటల యుద్ధాన్ని మరింత తీవ్రతరం చేస్తున్నాయి. ఒక ఘటన ముగియకముందే మరో అంశం తెరపైకి రావడంతో రాజకీయ చర్చలు వేడెక్కుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రశ్న రావణ వ్యవహారం, సాయి కృష్ణ కేసు వంటి అంశాలపై అధికార కూటమి, వైసీపీ తమ తమ రాజకీయ వ్యూహాలను పదును పెడుతున్నట్లు కనిపిస్తోంది.

**ప్రతిపక్ష వైసిపి ఆరోపణలకు సమాధానం ఎక్కడా..:**

రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్న చర్చల ప్రకారం, ప్రశ్న రావణ అంశంపై ప్రతిపక్షం చేస్తున్న విమర్శలకు అధికార పక్షం నుంచి తగిన స్థాయిలో సమాధానాలు రాకపోవడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అసంతృప్తి వ్యక్తం చేశారనే ప్రచారం సాగుతోంది. దీనిపై అధికారిక ధృవీకరణ లేకపోయినా, కూటమి ప్రభుత్వానికి ప్రతికూల ప్రచారం పెరగకుండా సమన్వయంతో స్పందించాల్సిన అవసరాన్ని అధికార వర్గాలు చర్చిస్తున్నట్లు సమాచారం.ఇదే సమయంలో, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పై వ్యక్తిగత విమర్శలు, సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోల అంశంపై కూడా ప్రభుత్వం మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ప్రభుత్వానికి సంబంధించిన అంశాలపై సమన్వయంతో స్పందించాల్సిన అవసరాన్ని కూటమి నాయకత్వం గుర్తుచేసినట్లు తెలుస్తోంది. మరోవైపు, వైసీపీ మాత్రం ఈ పరిణామాలను రాజకీయంగా వినియోగించుకునే ప్రయత్నం చేస్తోంది. ప్రజా వ్యతిరేక విధానాలు, వివాదాస్పద సంఘటనలు, ప్రభుత్వ నిర్ణయాలపై ప్రజల్లో చర్చ పెంచే లక్ష్యంతో పార్టీ శ్రేణులను రంగంలోకి దింపే ప్రయత్నాలు జరుగుతున్నట్లు కనిపిస్తున్నాయి. స్థానిక స్థాయి నుంచి సోషల్ మీడియా వరకు ప్రభుత్వంపై విమర్శల దాడిని మరింత ఉధృతం చేయాలనే వ్యూహం అవలంబిస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కాగా, అధికారంలో ఉన్న ప్రభుత్వానికి వివాదాల సమయంలో వేగవంతమైన స్పందన, సమన్వయంతో కూడిన కమ్యూనికేషన్ అత్యంత కీలకం. అదే సమయంలో ప్రతిపక్షాలు అలాంటి సందర్భాలను ప్రజల్లో చర్చకు తీసుకెళ్లే ప్రయత్నం చేయడం సహజ రాజకీయ వ్యూహంగా రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం.

**సాయికృష్ణ, ప్రశ్న రావన్ విషయంలోప్రభుత్వాన్ని కార్నర్ చేస్తున్న వైసిపి:**

సాయి కృష్ణ వ్యవహారం, ప్రశ్న రావణ అంశం వంటి పరిణామాల విషయంలో ప్రభుత్వాన్ని వైసిపి కార్నర్ చేసి విమర్శలు సంధిస్తోంది. రాష్ట్ర రాజకీయాల్లో ప్రధాన చర్చలుగా మారిన నేపథ్యంలో, ప్రజల దృష్టిని ఆకర్షించే అంశాలపై అధికార పక్షం,ప్రతిపక్షం రెండూ తమ రాజకీయ ఎజెండాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నాయి. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా ఈ పరిణామాలు రాజకీయంగా మరింత ప్రాధాన్యం సంతరించుకునే అవకాశం ఉందని పరిశీలకులు భావిస్తున్నారు.

**అధికార కూటమి ముందున్న సవాళ్లు:**

వివాదాలపై వేగవంతమైన అధికారిక స్పందన ఉండాల్సిన అవసరం ఉంది. కూటమి భాగస్వామ్య పార్టీల మధ్య సమన్వయం,సోషల్ మీడియాలో ప్రచార యుద్ధానికి సమర్థ వ్యూహం, ప్రజల్లో ప్రభుత్వ వైఖరిని స్పష్టంగా వివరించడం, ప్రతిపక్ష విమర్శలకు వాస్తవాధారిత సమాధానాలు ఇవ్వడం లాంటి అంశాలలో కీలక భూమిక పోషించాల్సిన అవరం ఉంది.

### సమావేశంలో ముఖ్యమంత్రి ఘాటు వ్యాఖ్యలు:

సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిత్వ హననానికి పాల్పడేవారిపై చర్యలకు టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. అవసరమైతే బయటనుంచి సిబ్బందిని తీసుకోవాలని సూచించారు. న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా అవసరమైతే కొత్తగా పీపీలను నియమించుకోవాలన్నారు. మంత్రివర్గ అజెండా అంశాలు ముగిశాక తాజా పరిణామాలపై మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించారు. సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగత హననంపై సుదీర్ఘంగా చర్చించారు. డీజీపీ, ఇతర పోలీస్ అధికారులు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా, నేతలను కించపరుస్తూ వస్తున్న వీడియోలపై మంత్రులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. భావ ప్రకటన స్వేచ్ఛను గౌరవిస్తూనే అభ్యంతరకర వ్యాఖ్యలను మాత్రం ఉపేక్షించవద్దని పోలీస్ అధికారులకు సూచించారు. ప్రభుత్వంపై అభూత కల్పనలు, అసత్యాలు, అసలు విషయాలు వక్రీకరిస్తే మాత్రం ఉపేక్షించవద్దని మంత్రులు గట్టిగా కోరారు.

### వైసీపీ వ్యూహం ఏంటి?

ప్రభుత్వ నిర్ణయాలపై ప్రజల్లో చర్చ పెంచడం, వివాదాస్పద అంశాలను రాజకీయంగా వినియోగించడం,
సోషల్ మీడియా, క్షేత్రస్థాయిలో ప్రచారం విస్తరించడం, స్థానిక ఎన్నికల దృష్ట్యా క్యాడర్‌ను చురుకుగా మార్చడం, ప్రజా సమస్యలను ప్రధాన అజెండాగా నిలబెట్టే ప్రయత్నం చేయాలని వైసిపి నిర్ణయం తీసుకున్నటుల సమాచారం అదుతోంది.అయితే వైసిపి వ్యూహాలను కూటమి నేతలు ఏ విధంగా ప్రతిస్పందిరో చూడాలి.



## గంజాయి కేసులో 6గురిని అరెస్టు చేసిన తాడేపల్లి పోలీసులు

**తాడేపల్లి జులై 10 (మనసులో మాట )::** గంజాయి ఇతరులకు అందించే క్రమంలో పోలీసులకు రాబడిన సమాచారంతో రంగంలోకి దిగి నిందితులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి 70 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నామని తెలిపిన సిఐ వీరేంద్ర గతంలో ఇదే కేసులోని ఇద్దరు నిందితులపై కేసులు నమోదు అయ్యాయని, వారిపై ఉన్నతాధికారుల అనుమతి తీసుకుని చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు కేసులో ప్రతిభ కనబరిచిన సిబ్బందిని అభినందించారు. గంజాయి రవాణా, సేవించటంపై ఉక్కుపాదం నేపథ్యంలో విస్తృత తనిఖీలను నిర్వహిస్తున్నామని, ఇలాంటి సంఘవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడే వారి సమాచారం తెలిపితే వారిపై నిఘా పెడతామన్నారు.



## విద్యుత్ శాఖ విజిలెన్స్ తనిఖీలు.. రూ. 4.60 లక్షల అపరాధ రుసుం విధింపు

**దాచేపల్లి : జూలై 10 (మనసులో మాట )** విద్యుత్ శాఖ విజిలెన్స్, ఆపరేషన్ విభాగం పల్నాడు జిల్లా సూపరింటెంట్ డాక్టర్. విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మాచర్ల డివిజన్ పరిధి దాచేపల్లి రూరల్ సెక్షన్ పరిధిలో శుక్రవారం తనిఖీలు నిర్వహించినట్లు ఈ ఈ సుందర బాబు, ఆపరేషన్ ఈఈ ఎస్. సింగరయ్య తెలిపారు. ఈ తనిఖీలో 50 మంది అధికారులు, 150 మంది సిబ్బంది 50 బృందాలుగా ఏర్పడి 3600 సర్వీసులు తనిఖీ జరిగింది. దాచేపల్లి మండలం పరిధి గ్రామాలలో వివిధ రకాలుగా విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న 144 మందిని గుర్తించి రూ. 3.50 లక్షల అపరాధ రుసుం విధించడం జరిగిందన్నారు. విద్యుత్ చౌర్యం నేరం, ఫిర్యాదులను అందించడం లేదా వాట్సాప్ ద్వారా సంప్రదించవచ్చు అన్నారు.

## 39 మంది లబ్దిదారులకు 49 లక్షల 17వేల సీఎం రిలీఫ్ చెక్కుల పంపిణీ



**ఒంగోలు జులై 10, (మనసులో మాట)** శుక్రవారం మధ్యాహ్నం ఒంగోలు నగరంలోని పార్టీ కార్యాలయం నందు 39 మంది లబ్దిదారులకు 49 లక్షల 17 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు.



# రేషన్ షాపులలో అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవు

**వేమూరు, జూలై 10 (మనసులో మాట):** రేషన్ షాపులను సి ఎస్ డి టి ఫణి కుమార్ తనిఖీలు శుక్రవారం నిర్వహించారు. వేమూరు లోని పులివర్తి మేరీ ఏసుబాబు రేషన్ షాప్ 0731002 ను ఫణి కుమార్ తనిఖీ చేశారన్నారు. సి ఎస్ డి టి మాట్లాడుతూ రేషన్ షాపులో ఉండవలసిన నిత్యవసర సరుకుల నిల్వలో 772 కేజీల బియ్యం, 20 ప్యాకెట్లు పంచదార తక్కువగా ఉన్నాయన్నారు. డీలర్ పై జాయింట్ కలెక్టర్ కు నివేదిక ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో వేమూరు గ్రామ రెవెన్యూ అధికారి గాజుల జితేంద్ర ఉన్నారు.




# పల్లెటూరి ప్రజలకు గుడ్ న్యూస్.. పాముకాటుకు ఇకపై108లోనూ మందు!

**చిలకలూరిపేట రూరల్ జులై 10 మనసులో మాట**

పల్లెటూర్లో ప్రజలు ముఖ్యంగా రైతులకు ఎదురయ్యే ప్రమాదాల్లో ప్రముఖమైనది పాముకాటు. మన ప్రాంతాల్లో ఉండే అత్యంత విషసర్పాల్లో రెండు, మూడు రకాలే ఎక్కువగా మనకు ఎదురవుతుంటాయి. నాగుపాము, రక్త పింజరి, కట్లపాము ఈ మూడు పాముకాట్లే మనిషి ప్రాణాలను తీస్తుంటాయి. పాము కాటు వేసిన గంటలోపే ఆస్పత్రులకు వెళ్తే ప్రాణాలను కాపాడుకునే అవకాశం ఉంటుంది. ఇలాంటి సందర్భాల్లో మారుమూల గ్రామాల ప్రజలు సరైన సమయంలో ఆస్పత్రులకు వెళ్లలేక ప్రాణాలు కోల్పోతుంటారు. వారి కోసం ప్రభుత్వం ఇకపై 108లోనూ పాముకాటుకు మందును ఉంచింది. ప్రభుత్వం చేసిన ఈ కొత్త ఆలోచనతో ఎంతోమంది రైతులు, ప్రజలు సకాలంలో ప్రాణాలు కాపాడుకునే అవకాశం ఉంటుంది. ఎవరికి ఏ సమయంలో ప్రమాదం జరిగినా కొద్ది క్షణాల్లోనే 108 అక్కడ ఉంటుంది. ఈ 108లో ఎక్కువగా యాక్సిడెంట్ కేసులే వస్తుంటాయి. దానికి సంబంధించిన మందులే ఉంటాయి. అత్యవసర చికిత్స చేసేందుకు అనుకూలమైన విధంగా 108 వాహనాలను సిద్ధం చేశారు. ఇకపై అందులో పాముకాటు మందు కూడా అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది.

# తాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలి: ఎమ్మెల్యే డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి

**కనిగిరి జులై10, (మనసులో మాట)**



కనిగిరి పట్టణంలో తాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ప్రజలకు నిరంతరాయంగా తాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని కనిగిరి శాసనసభ్యులు, ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అధికారులను ఆదేశించారు.శుక్రవారం కనిగిరి మున్సిపల్ కార్యాలయంలో పట్టణ తాగునీటి సమస్యలు, మున్సిపల్ అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తాగునీటి సరఫరాలో నెలకొన్న సమస్యలు, పైప్‌లైన్ నిర్వహణ, అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులతో సమగ్రంగా చర్చించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమస్యలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించి వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. తాగునీటి సరఫరాలో అంతరాయం లేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, నిరంతర తాగునీటి సరఫరా కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశంలో పబ్లిక్ హెల్త్ సర్కిల్ నెల్లూరు సూపరింటెండింగ్ ఇంజనీర్ ఏ. మహేష్, పబ్లిక్ హెల్త్ డివిజన్ ఒంగోలు ఇంజనీర్ టి. శ్రీనివాస సంజయ్, పబ్లిక్ హెల్త్ సబ్ డివిజన్ కనిగిరి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజయలక్ష్మి, కనిగిరి పురపాలక సంఘం కమిషనర్ పి. శ్రీధర్, అసిస్టెంట్ ఇంజనీర్, మున్సిపల్ అధికారులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పి జి ఆర్ ఎస్ లో 18 అర్జీలు

**కొల్లూరు, జూలై 10 (మనసులో మాట):** కొల్లూరులో పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని కొల్లూరు MPDO కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు పాల్గొని అర్జీలను స్వీకరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి పిజిఆర్ఎస్ లో ఇచ్చే అర్జీలను ఆన్లైన్లో నమోదు చేసి అట్టి సమస్యలను వెంటనే పరిష్కరిస్తున్నామన్నారు.



అధికారులకు కూడా అర్జీల పరిష్కారం శ్రద్ధ చూపించాలని అన్నారు. పి జి ఆర్ ఎస్ లో మొత్తం 18 అర్జీలు వచ్చాయన్నారు. రెవెన్యూ శాఖ పదకొండు అర్జీలు, పంచాయతీ శాఖ ఆర్వులు, హౌసింగ్ శాఖ ఒక అర్జీ వచ్చిందని తెలిపారు. వీటిని ఆయా శాఖ అధికారులకు పంపించి వెంటనే పరిష్కరించి ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. పీజీఆర్ఎస్ కార్యక్రమానికి మండల అధికారులు సరిగా హాజరు కాకపోవటం గమనార్హం. ఈ కార్యక్రమంలో వేమూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ గొట్టిపాటి పూర్ణ కుమారి, మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఇన్చార్జ్ ఎంపీడీవో నిరంజన్ రావు పాల్గొన్నారు.

# నూజెండ్ల మండల వ్యవసాయ కార్యాలయంలో ఆర్‌పీఎల్ ఆధారిత రైతు శిక్షణ కార్యక్రమం

**వినుకొండ-- జూలై 10, (మనసులో మాట)**

నూజెండ్ల మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఈ రోజు ఆర్‌పీఎల్ (Recognition of Prior Learning) ఆధారిత రైతు శిక్షణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వినుకొండ వ్యవసాయ సహాయ సంచాలకులు (ADA) శ్రీ చి. రవి కుమార్, నరసరావుపేట డీఏఏటీటీసీ (DAATTC) శాస్త్రవేత్త డా. ఎం. నాగేశ్, నూజెండ్ల మండల వ్యవసాయ అధికారి, ఏపీసీఎన్ఎఫ్ (APCNF) సిబ్బంది మరియు మండల రైతులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో వినుకొండ వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీ Ch. రవికుమార్ మాట్లాడుతూ, రైతులకు యూరియా మరియు డీఏపీ ఎరువుల పంపిణీని APAIMS యాప్ ద్వారా పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే మండలంలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఎరువుల నిల్వలు, వాటి పంపిణీ విధానం గురించి రైతులకు వివరించారు.

డీఏఏటీటీసీ శాస్త్రవేత్త డా. ఎం. నాగేశ్ ప్రస్తుత ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని వరి, మొక్కజొన్న, కంది తదితర పంటల సాగులో పాటించాల్సిన యాజమాన్య పద్ధతులు, అనువైన వంగడాల ఎంపిక, సిఫార్సు చేసిన ఎరువుల మోతాదులు (RDF) ప్రకారం ఎరువుల వినియోగం, సమగ్ర పంట నిర్వహణ అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారి ఆంజనేయులు నాయక్ మాట్లాడుతూ, నీటి కొరత పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తక్కువ కాలంలో దిగుబడినిచ్చే పంటలను ఎంపిక చేసుకోవాలని రైతులకు సూచించారు. ముఖ్యంగా పప్పుధాన్యాలు మరియు చిరుధాన్యాల సాగుకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా తక్కువ నీటితో మెరుగైన ఆదాయం పొందవచ్చని వివరించారు. ఈ సందర్భంగా రైతులు వ్యవసాయానికి సంబంధించిన పలు సందేహాలను అధికారులను అడిగి నివృత్తి చేసుకున్నారు. కార్యక్రమం రైతులకు ఎంతో ఉపయోగకరంగా సాగింది.





# పల్నాడు పారిశ్రామిక ప్రగతిలో నూతన అధ్యాయం

- నరసరావుపేట గడ్డపై కేంద్ర ఆర్థిక మంత్రి వర్యుల పర్యటనకు అపూర్వ ఏర్పాట్లు!
- రూ.1,500 కోట్ల భారీ నిధుల హేమంతంతో వెనుకబడిన పల్నాడు సీమకు నూతనోత్తేజం
- ప్రజాపక్షపాతి జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా, క్రియాశీలక నేత ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబుల ఆధ్వర్యంలో సమరస్ఫూర్తితో ముందస్తు సమీక్ష.

**నరసరావుపేట, జూలై 10 (మనసులో మాట)::**



వెనుకబడిన పల్నాడు ప్రాంతాన్ని పారిశ్రామికంగా, ఆర్థికంగా అగ్రగామిగా నిలిపేందుకు అహర్నిశలూ శ్రమిస్తున్న జిల్లా యంత్రాంగం, స్థానిక నాయకత్వం మరో మహోజ్వల ఘట్టానికి శ్రీకారం చుట్టాయి. ఈ నెల 17వ తేదీన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు, దేశ ఆర్థిక రథసారథి నిర్మలా సీతారామన్ నరసరావుపేట గడ్డపై అడుగుపెట్టనున్న శుభతరుణాన్ని పురస్కరించుకుని నియోజకవర్గంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ చారిత్రాత్మక పర్యటనకు సంబంధించి శుక్రవారం ఉదయం స్థానిక కోడెల శివప్రసాదరావు మున్సిపల్ స్టేడియంలో సభా ప్రాంగణాన్ని, ఇస్సపాలెంలో అత్యంత సురక్షితమైన హెలిపాడ్ నిర్మాణ స్థలాన్ని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా, నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబులు సంయుక్తంగా పరిశీలించారు. అధికారులను సమన్వయం చేస్తూ వారు సాగించిన క్షేత్రస్థాయి సమీక్షా తీరు అత్యంత ప్రశంసనీయంగా సాగింది. ఈ సందర్భంగా అంకితభావంతో పనిచేస్తూ పల్నాడు ప్రగతికి సరికొత్త దిశానిర్దేశం చేస్తున్న జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా మాట్లాడుతూ జూలై 17న జరగబోయే ఈ ప్రతిష్టాత్మక ఆర్థిక సహాయ సదస్సు జిల్లా చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించదగ్గదన్నారు. కేవలం మాటలకే పరిమితం కాకుండా, ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలోనే సుమారు రూ.1,500 కోట్ల భారీ రుణాలను లబ్ధిదారులకు అందించి, పల్నాడులో ఆర్థిక విప్లవాన్ని తీసుకురాబోతున్నట్లు సగర్వంగా ప్రకటించారు. ఈ రుణమేళాలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా పాల్గొనే అవకాశాలు ఉండటం పల్నాడు ప్రజల అదృష్టమన్నారు. ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార ప్రాసెసింగ్, ఉపాధి కల్పన, ముద్ర, ఎంఎస్ఎంఈ, వ్యవసాయం మరియు ఉన్నత విద్యా రంగాల అభివృద్ధికి ఈ నిధులు ఊపిరి పోయనున్నాయన్నారు. సమాజంలో వెనుకబడిన విస్మరించబడిన వర్గాలైన ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాదారులు, దివ్యాంగులు, హిజ్రాలు తదితర ప్రత్యేక వర్గాలకు పెద్దపీట వేస్తూ, వారి జీవితాల్లో వెలుగులు నింపడమే ఈ బృహత్తర యజ్ఞం యొక్క ముఖ్య ఉద్దేశమని కలెక్టర్ స్పష్టం చేశారు. అలాగే బ్యాంకుల కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులకు సంబంధించిన శాంక్షన్ లేఖలను కూడా అందజేస్తామని వెల్లడించారు. నియోజకవర్గ సమగ్ర శ్రేయస్సే ధ్యేయంగా, నిరంతరం ప్రజాసేవలో తరిస్తున్న శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి ఆశయాలకు అనుగుణంగా ద్వాక్రా మహిళలు, రైతులు, శ్రామికులు, యువత స్వయం ఉపాధి సాధించేందుకు ఈ మహత్తర సదస్సు ఎంతగానో తోడ్పడుతుందని ఆనందం వ్యక్తం చేశారు. ఇప్పటికే సుమారు రూ.300 కోట్ల నిధులు విడుదలై ప్రగతి పథంలో దూసుకుపోతుండగా, ఈ నెల 17న అందజేయబోయే రూ.1,500 కోట్ల రుణాలు పల్నాడు రూపురేఖలను మార్చివేయనున్నాయని ధీమా వ్యక్తం చేశారు. జిల్లాలో ప్రతిష్టాత్మక ఎంఎస్ఎంఈ, అగ్రోటెక్ పార్కుల స్థాపన ద్వారా వేలాది మంది యువతకు స్థానికంగానే ఉపాధి లభిస్తుందని వివరించారు. ఈ అపూర్వ ప్రజా సమ్మేళనానికి సుమారు 50 వేల మంది జనసందోహం హాజరయ్యే అవకాశం ఉన్నందున, ప్రతి ఒక్కరూ భాగస్వాములై ఈ క్రెడిట్ అవుట్‌రీచ్ మహా సభను దిగ్విజయం చేయాలని పిలుపునిచ్చారు. అధికార యంత్రాంగం మరియు ప్రజాప్రతినిధుల ఈ సమష్టి కృషి, పల్నాడు జిల్లాను అభివృద్ధి పథంలో అగ్రస్థానంలో నిలుపుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ మహత్తర ఏర్పాట్ల పరిశీలనలో జిల్లా ప్రముఖ అధికారులు, బ్యాంకింగ్ రంగ నిపుణులు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# రిజిస్ట్రార్ ఆఫీసుల ప్రైవేటీకరణపై మండిపడ్డ దస్తావేజు లేఖరులు

- రేపల్లెలో 'పెన్ డౌన్' ఆందోళన!

**రేపల్లె జులై 10 మనసులోమాట**

రాష్ట్ర ప్రభుత్వం రిజిస్ట్రేషన్ శాఖను ప్రైవేటీకరించేందుకు తీసుకువచ్చిన జీవో నెంబర్ 396ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రేపల్లె సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద డాక్యుమెంట్ రైటర్లు, స్టాంప్ వెండర్లు భారీ ఆందోళన చేపట్టారు. అసోసియేషన్ పిలుపు మేరకు శుక్రవారం కార్యాలయాల వద్ద విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా డాక్యుమెంట్ రైటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మరక బాలమురళీ కృష్ణంరాజు మాట్లాడుతూ, దశాబ్దాలుగా నమ్ముకున్న ఈ వృత్తిని నిలువునా ముంచేలా ప్రభుత్వం జీవో నెంబర్ 396 ని తీసుకువచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రిజిస్ట్రార్ ఆఫీసులను ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తే, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వేలాది మంది దస్తావేజు లేఖరులు, స్టాంప్ వెండర్లు, వారిపై ఆధారపడిన కుటుంబాలు రోడ్డున పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. సామాన్యులకు సైతం అందుబాటులో ఉండే రిజిస్ట్రేషన్ల వ్యవస్థను కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేయడం దుర్మార్గమని మండిపడ్డారు. గతంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓటీపీ (ఓ టి పి) విధానం వల్ల ప్రజలు, కొనుగోలుదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు గుర్తుచేశారు. టెక్నికల్ సమస్యలు, సర్వర్ లోపాల వల్ల రిజిస్ట్రేషన్లు సకాలంలో కాక ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని, ఇప్పుడు ప్రైవేటీకరణతో ఆ భారం మరింత పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మొండివైఖరి వీడి జీవో 396ను వెంటనే ఉపసంహరించుకోవాలని. లేనిపక్షంలో పెన్ డౌన్ సమ్మెను రాష్ట్రవ్యాప్తంగా ఉధృతం చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో రేపల్లె పరిసర ప్రాంతాల డాక్యుమెంట్ రైటర్లు, స్టాంప్ వెండర్లు, సబ్‌రిజిస్ట్రార్ ఆఫీస్ సిబ్బంది (మద్దతుగా) మరియు పెద్ద సంఖ్యలో బాధితులు పాల్గొన్నారు. దస్తావేజు లేఖరుల సమ్మెతో రేపల్లె సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ పూర్తిగా నిలిచిపోయి, సుమారు లక్షల్లో ప్రభుత్వ ఆదాయానికి గండి పడిందిఅనితెలియజేశారు.



# రేషన్ షాపులను తనిఖీ చేసిన సిఎస్ డిటి

**కొల్లూరు, జూలై 10 (మనసులో మాట):**

కొల్లూరు రేషన్ షాపులను సిఎస్ డి టి ఫణి కుమార్ శుక్రవారం తనిఖీలు చేశారు. కొల్లూరు లోని ఎస్ వాసు నాయక్ 0730007 రేషన్ షాపును తనికి చేయగా నిత్యావసర సరుకుల నిల్వలలో 2300 కేజీల బియ్యం తక్కువగా ఉన్నాయన్నారు. డీలర్ పై జాయింట్ కలెక్టర్ కు నివేదిక ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ తనిఖీలలో విఆర్వో చిట్టిబాబు లు ఉన్నారు.



# రాష్ట్రస్థాయి క్రీడలకు నకరికల్లు విద్యార్థులు ఎంపిక!

**నకరికల్లు, జులై 10, మనసులో మాట.**

నకరికల్లు, జూలై 10: యోగా, టెన్నికాయిట్ క్రీడల్లో నకరికల్లు విద్యార్థులు ప్రతిభ కనపరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జూలై 11 నుండి 12 వరకు ప్రకాశం జిల్లా జరుగుమల్లిలో జరిగే రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ ఛాంపియన్‌షిప్‌లో శ్రీ వంగా వెంకటరెడ్డి జెడ్పీ హైస్కూల్‌కు చెందిన నలుగురు బాలికలు (షాహీన, లిఖిత, త్రివేణి, తేజస్విని) పాల్గొంటున్నట్లు ప్రధానోపాధ్యాయులు జాలాది శ్రీనివాసరావు తెలిపారు. అలాగే త్వరలో జరగబోయే రాష్ట్రస్థాయి యోగా పోటీలకు నలుగురు బాలురు (వరుణ్ కుమార్, శశి కళ్యాణ్, శివ నిఖిల్, రుద్ర శివ గణేష్) ఎంపికయ్యారని పేర్కొన్నారు. విద్యార్థులను వ్యాయామ ఉపాధ్యాయులు జి. ఝాన్సీరాణి, పి. రాజా, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కాసా మల్లిఖార్జునరావు, కమిటీ సభ్యులు, గ్రామస్తులు అభినందించారు.



## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజా దర్బార్ లక్ష్యం: ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

**మార్కాపురం జులై 10 , (మనసులో మాట)**

ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేయడమే ప్రజా దర్బార్ (పీజీఆర్ఎస్) కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి తెలిపారు.శుక్రవారం మార్కాపురం పట్టణంలోని జవహర్ నగర్‌లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి ప్రజా దర్బార్ (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ శాఖలకు సంబంధించిన సమస్యలపై ప్రజల నుంచి వచ్చిన అర్జీలను పరిశీలించి సంబంధిత అధికారులకు పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈరోజు నిర్వహించిన ప్రజా దర్బార్‌లో మొత్తం 66 వినతిపత్రాలు అందాయని తెలిపారు. వీటిలో అధిక శాతం రెవెన్యూ శాఖకు సంబంధించిన సమస్యలేనని పేర్కొన్నారు. కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించగా, మిగిలిన వాటిని నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు.ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజా దర్బార్‌ను సద్వినియోగం చేసుకోవాలని, ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించడంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో మార్కాపురం నియోజకవర్గంలోని వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



## అక్షర రత్న పురస్కార గ్రహీతను అభినందించిన సత్యం, శివం, సుందరం సామాజిక సేవా సంస్థ

**తెనాలి,జూలై10( మనసులో మాట)**

ఈ నెల 5 న శ్రీశ్రీ కళావేదిక విజయవాడ లో జరిగిన ద్విశతాధిక కవి సమ్మేళనం లో సాహిత్య సభలో అక్షర రత్న పురస్కరముతో సత్కరించబడిన తెనాలికి చెందిన కవి, రచయిత, ఆర్టీసీ కండక్టర్, సాహితీబంధువు,డాక్టర్ ఆళ్ళ నాగేశ్వరరావు ( కమల శ్రీ ) ని సత్యం, శివం, సుందరం సామాజిక సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు తన్నీరు శివ శంకర్, సంస్థ కార్యవర్గ సభ్యులు కలసి పురస్కార గ్రహీత ఆళ్ళ నాగేశ్వరరావు ని నాజరుపేట లోని ఆయన నివాసం లో మర్యాద పూర్వకంగా కలసి దుస్సాలుతో సన్మానించారు.ఈ కార్యక్రమం లో నాగిశెట్టి నాగేశ్వరరావు, నాగిశెట్టి వివేకానంద దంపతులు, సంస్థ కార్యవర్గ సభ్యులు, పురస్కార గ్రహీత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.ఈ రోజు పురస్కార గ్రహీత జన్మదినము కావడం విశేషం.

# పల్నాడు ప్రగతికి భారీ రుణమేళా

- **తొలి త్రైమాసికంలోనే రూ.1,500 కోట్ల రుణాల పంపిణీ - ఎమ్మెల్యే చదలవాడ**
- **భారతీయ స్టేట్ బ్యాంక్ ఆధ్వర్యంలో 3.33 లక్షల ఉపాధి కేంద్రాల ఏర్పాటు లక్ష్యం - ప్రాంతీయ మేనేజర్ రవికుమార్**



**నరసరావుపేట, జూలై 10 (మనసులో మాట)::**

పల్నాడు జిల్లాలో స్వయం ఉపాధి, వ్యవసాయం, పరిశ్రమలు, విద్య, సూక్ష్మ వ్యాపారాల అభివృద్ధికి ఊతమిచ్చేలా ఈ నెల 17న నరసరావుపేటలో కేంద్ర మంత్రి ఆధ్వర్యంలో భారీ రుణమేళా (రుణాల విస్తరణ కార్యక్రమం) నిర్వహించనున్నట్లు నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు తెలిపారు. శుక్రవారం నరసరావుపేటలోని శాసనసభ్యుల కార్యాలయంలో భారతీయ స్టేట్ బ్యాంక్ ప్రాంతీయ మేనేజర్ రవికుమార్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ వెనుకబడిన పల్నాడు జిల్లాలో పరిశ్రమలు, వ్యవసాయం, స్వయం ఉపాధి రంగాలకు పెట్టుబడులు అందించే లక్ష్యంతో ప్రత్యేక కార్యాచరణతో ఈ రుణాల పంపిణీ చేపడుతున్నట్లు చెప్పారు. గత ఏడాది కేంద్ర ప్రభుత్వ పథకాల కింద జిల్లాలో పెద్దఎత్తున రుణాలు అందించామని, ప్రస్తుత ఆర్థికసంవత్సరం తొలి త్రైమాసికంలోనే సుమారు రూ.1,500 కోట్ల రుణాలను వివిధ సంక్షేమ, ఉపాధి పథకాల కింద పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే సుమారు రూ.300 కోట్ల రుణాలు విడుదలయ్యాయని, జూలై 17న మిగిలిన రుణాలను అందజేస్తామన్నారు. ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార సంస్కరణల పథకం, ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం, ముద్ర రుణాలు, సూక్ష్మచిన్నమధ్యతరహా పరిశ్రమల రుణాలు, వ్యవసాయ, విద్యా రుణాలు, కిసాన్ క్రెడిట్ కార్డు తదితర పథకాల లబ్ధిదారులకు ఈ సందర్భంగా రుణాలు మంజూరు చేయనున్నట్లు చెప్పారు. బ్యాంకులకు సంబంధించిన సామాజిక బాధ్యత నిధుల కార్యక్రమాల అనుమతి పత్రాలను కూడా అందజేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమానికి గుర్తింపుగా కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ స్వయంగా నరసరావుపేటకు విచ్చేసి డ్వాక్రా మహిళలు, రైతులు, విద్యార్థులు, స్వయం ఉపాధి పొందాలనుకునే యువతకు రుణాలు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.అటవీ హక్కుల గుర్తింపు పత్రాలు కలిగిన వారు, దివ్యాంగులు, తృతీయ ప్రకృతియుక్తులు (ట్రాన్స్‌జెండర్‌లు) సహా వివిధ వర్గాల వారితో పాటు పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వ గృహాలకు కూడా రుణాలు అందించే చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. బ్యాంకుల సామాజిక బాధ్యత నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో మంచినీటి సౌకర్యాలు కల్పించడం, ఆహార శుద్ధి కేంద్రాలు ఏర్పాటు చేయడం, కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) ఆధారిత సాంకేతికతతో పాఠశాలల అభివృద్ధి వంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. పల్నాడు జిల్లాలో పారిశ్రామిక ప్రాంతాలు, వ్యవసాయ సాంకేతిక కేంద్రాలు ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలను పెంపొందించడం, పరిశ్రమలకు ప్రోత్సాహం అందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు. ఈ రుణమేళాకు సుమారు 50 వేల మంది హాజరయ్యే అవకాశం ఉందని, ప్రజలు, కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. భారతీయ స్టేట్ బ్యాంక్ ప్రాంతీయ మేనేజర్ రవికుమార్ మాట్లాడుతూ పల్నాడు జిల్లాలోని అపారమైన అవకాశాలను వెలికితీసి ప్రజలను ఆర్థికంగా స్వయం సమృద్ధి వైపు తీసుకెళ్లే లక్ష్యంతో ఈ రుణాల విస్తరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలు, మండలాలను కలుపుకుంటూ అన్ని బ్యాంకులకు లక్ష్యాలు నిర్దేశించామన్నారు. భారతీయ స్టేట్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఈ ఏడాది జిల్లాలో 3.33 లక్షల ఉపాధి కేంద్రాల ఏర్పాటుకు లక్ష్యంగా పనిచేస్తున్నామని, అందులో ఒక లక్ష కేంద్రాలను ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేకంగా కేటాయించినట్లు వెల్లడించారు. శాసనసభ్యులు విజ్ఞప్తి మేరకు ఈసారి తృతీయ ప్రకృతియుక్తులను (ట్రాన్స్‌జెండర్‌లను) కూడా స్వయం ఉపాధి పథకాలలో ప్రత్యేకంగా చేర్చినట్లు తెలిపారు. వ్యవసాయం, పరిశ్రమలు, వ్యక్తిగత రుణాలను సమన్వయం చేస్తూ ప్రతి ప్రాంతంలో స్థానిక వనరులకు అనుగుణంగా ప్రత్యేక ప్రాజెక్టులను అమలు చేస్తున్నామని, జూలై 17న భారతీయ స్టేట్ బ్యాంక్ ఒక్కటే రూ.300 కోట్ల రుణాలను పంపిణీ చేయనున్నట్లు రవికుమార్ తెలిపారు. కేవలం వ్యక్తిగత రుణాలకే పరిమితం కాకుండా గ్రామాలు, మండలాలు, నియోజకవర్గాల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా సంపూర్ణ పంపిణీ విధానంలో రుణాలు అందిస్తున్నామని వివరించారు. తాత్కాలిక ఉపాధికంటే శాశ్వత ఉపాధి కల్పించే పరిశ్రమల ఏర్పాటుపై పార్లమెంట్ సభ్యులు (ఎంపీ), శాసనసభ్యుల సూచనల మేరకు దృష్టి సారించామని, ఇందులో భాగంగా మునగాకు, పుట్టగొడుగులు, మిరపకాయల శుద్ధి కేంద్రాలు, సుగంధ ద్రవ్యాల తయారీ కేంద్రాల వంటి పరిశ్రమలకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. మునగ సాగు విస్తారంగా ఉన్న ప్రాంతాల్లోనే శుద్ధి కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు అదనపు ఆదాయం కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు.

# ఎస్ ఐ ఆర్ ను నూరు శాతం 13వ తేదీ కల్లా పూర్తి చేయాలి

**రేపల్లె జులై 10 మనసులోమాట**

ప్రత్యేక సంక్లిప్త సవరణ ఓటర్ జాబితా ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వి అధికారులకు సూచించారు. శుక్రవారం రేపల్లె నియోజకవర్గంలోని యానాది కాలనీ సచివాలయంలో ఆయన తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వి సచివాలయ పరిధిలోని పోలింగ్ స్టేషన్ 25 కు సంబంధించి ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై బిఎల్ఓ ను ఆరా తీశారు. పోలింగ్ స్టేషన్ 25 పరిధిలో ఇప్పటివరకు 58 శాతం మాత్రమే పూర్తి చేయుటకు గల కారణాలపై బిఎల్ఓ ను ఆయన ప్రశ్నించారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియ గడువు ఈనెల 14వ తేదీతో ముగుస్తున్నందున ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన అన్నారు. పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉన్న ఓటర్ల విషయమై బిఎల్ఎ లతో బిఎల్ఓ లకు సమావేశాలు నిర్వహించి ఓటర్ జాబితాలో మరణాలు, ప్రాంతాలు మారుట, డూప్లికేటింగ్ వంటి వాటిని గుర్తించి బిఎల్ఎ లతో చర్చించి వాటిని అన్ మ్యాపింగ్ చేసి డిజిటలైజేషన్ చేయాలని ఆయన సూపర్వైజర్ కు సూచించారు. ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో నూరు శాతం ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పూర్తి చేయుటకు తగు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రేపల్లె రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీదేవి, రేపల్లె మండల తహసిల్దార్ శ్రీనివాసరావు, రేపల్లె మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు సూపర్వైజర్లు మరియు బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.



మనసులో మాట

# సర్ ఓటర్ నమోదు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

**వినుకొండ --జులై10, (మనసులో మాట)**



భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన SIR (Special Intensive Revision) ఓటర్ నమోదు కార్యక్రమాన్ని అధికారులు, బీఎల్‌వోలు పూర్తిస్థాయిలో పారదర్శకంగా నిర్వహించాలని వినుకొండ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ప్రముఖ న్యాయవాది & పల్నాడు జిల్లా అధికార ప్రతినిధి MN ప్రసాద్ గారు మాట్లాడుతూ, సర్ నమోదు కార్యక్రమం తుది దశకు చేరుకున్నప్పటికీ ఇంకా పలు లోపాలు కొనసాగుతున్నాయని అన్నారు. నూజెండ్ల మండలం వి.అప్పాపురం గ్రామంలో 18 ఓట్లు, మారెళ్లవారిపాలెం గ్రామంలో 42 ఓట్లు, అల్లిబాయిపాలెం గ్రామంలో మరో 40 ఓట్లు ఇప్పటికీ ఆన్‌లైన్‌లో నమోదు కాకపోవడం ఆందోళనకరమన్నారు. సంబంధిత ఓటర్లు స్థానికంగా లేకపోవడం, ఆధార్ కార్డులో వేరే చిరునామాలు ఉండడం వంటి కారణాలతో మ్యాపింగ్ పూర్తి చేయకుండా నమోదు నిలిపివేయడం సరైన విధానం కాదని అభిప్రాయపడ్డారు. ఓటర్ నమోదుకు ప్రభుత్వం 12 రకాల గుర్తింపు పత్రాలను అనుమతించిన నేపథ్యంలో, కేవలం ఆధార్ కార్డులో చిరునామా ఆధారంగా మాత్రమే నమోదు నిరాకరించడం సమంజసం కాదన్నారు. ఆధార్ కార్డు ఒక్కటే ఓటర్ నమోదుకు ప్రామాణిక పత్రం కాదని అధికారులు గుర్తించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఓటర్ నమోదు ప్రక్రియకు ఇంకా 04 రోజులు మాత్రమే మిగిలి ఉన్నందున, అర్హులైన ప్రతి ఒక్కరూ నమోదు చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అవసరమైతే సర్ నమోదు కోసం అదనపు గడువు కేటాయించి, ఇంటింటి సర్వే నిర్వహించి, ఎలాంటి వివాదాలకు తావు లేకుండా పారదర్శకంగా ఓటర్ నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని M.N ప్రసాద్ గారు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అమ్మిరెడ్డి అంజిరెడ్డి , నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షుడు కొత్త కృష్ణారెడ్డి , పట్టణ కన్వీనర్ కొత్తమాస శివ , నూజెండ్ల మండల కన్వీనర్ ముప్పరాజు వెంకటేశ్వర్లు, పార్టీ సీనియర్ నాయకుడు కొత్త వీరాంజనేయరెడ్డితో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీలతో ఎన్నికల అధికారి సమావేశం

**చిలకలూరిపేట జులై 10 మనసులో మాట**



ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఈరోజు పేట మండల తహసీల్దార్ కార్యాలయంలో ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నియోజకవర్గ పరిధిలోని మూడు మండలాల తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్ వివిధ రాజకీయ పార్టీల నాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణ, ఓటరు జాబితా, ఎన్నికల నిబంధనలు, విధివిధానాలకు సంబంధించిన పలు అంశాలపై ఎన్నికల అధికారి వివరించారు. సమావేశంలో పాల్గొన్న రాజకీయ పార్టీల నాయకులు తమకు ఉన్న సందేహాలు, అనుమానాలను ఎన్నికల అధికారిని అడిగి నివృత్తి చేసుకున్నారు.
ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల సంఘం నిబంధనలను పాటిస్తూ సహకరించాలని అధికారులు ఈ సందర్భంగా సూచించారు.

# చర్చి స్థలం.... కబ్జాకు ప్రయత్నం..

- అడ్డుకోవాలని అధికారులకు ఫిర్యాదుఫిర్యాదు

**వినుకొండ - జూలై 10, (మనసులో మాట )**



చర్చి కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు తాము కొనుగోలు చేసిన స్థలాన్ని కొంతమంది వ్యక్తులు కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారంటూ వినుకొండ పట్టణానికి చెందిన తెలుగు బాప్టిస్ట్ చర్చి ప్రతినిధులు పురపాలక కమిషనర్ కు వినతిపత్రం అందించారు.కబ్జా చేసి అక్రమ నిర్మాణాలకు చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకోవాలని కమిషన్ కమిషనర్ను వారు కోరారు. బాధితుల కథనం మేరకు వినుకొండ పట్టణంలోని ఏబీఎం పాఠశాల ఆవరణ లో గల సర్వేనెంబర్ 394/1 లో గల 35.157 సెంట్లు స్థలాన్ని చర్చి కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు ప్రాపర్టీ అసోసియేషన్ ఆఫ్ బాప్టిస్ట్ చర్చిస్ ప్రైవేట్ లిమిటెడ్ (పి ఏ బి సి ) వారి వద్ద నుండి స్థానిక చర్చి నిర్వాహకులు కొంతమంది కొనుగోలు చేశారు. ఇందుకోసం 15 లక్షల రూపాయల నగదును పీఏబీసీ అధ్యక్షునికి చెల్లించి ఈ మేరకు అగ్రిమెంట్ కూడా కుదుర్చుకున్నారు. అయితే అగ్రిమెంటు తదుపరి నుండి సదరు స్థలాన్ని రిజిస్టర్ చేయవలసిందిగా బాధితులు పీఏబీసీ వారిని ఉత్తిడి చేసినప్పటికీ అందుకు వారు నిర్లక్ష్యం చేస్తూ వచ్చారు. దీంతో కొనుగోలుదారులు నరసరావుపేట సబ్ కోర్టు నందు స్పెసిఫిక్ పెర్ఫార్మెన్స్ ధావాను దాఖలు చేశారు. ఆ దావ పెండింగ్లో ఉండగా గురువారం కొంతమంది వ్యక్తులు సదరు స్థలంలో పునాదులు తీయించి షాపుల నిర్మాణానికి ప్రయత్నిస్తున్నారని, అలాగే ఆ స్థలంలో ఉన్న వేప చెట్లను కూడా తొలగించారని బాధితులు ఆరోపించారు. కొంతమంది రాజకీయ నాయకుల ప్రమేయంతోనే ఈ స్థలంలో కబ్జాకు ప్రయత్నం జరుగుతుందని బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు విచారణ చేపట్టి తక్షణ చర్యలు తీసుకోవాలని ఈ మేరకు పురపాలక సంఘం కమిషనర్ కే.
శి వరామ్ ప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో చర్చి నిర్వాహకులు దారి వేముల జోసెఫ్ నాగ స్వామి,చాట్ల రామయ్య,బీర్నీడీ సంతోష్, బి ఎలియేజర్, పందుల ఫిలిప్, కట్టెంపూడి నాగేశ్వరరావు, కోటా శివకుమార్,పులిగుజ్జు వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు



# సాంకేతికతతో 12 మొబైల్స్ రికవరీ బాధితులకు అందజేసిన రూరల్ ఎస్ఐ అనిల్

**చిలకలూరిపేట జూలై 10 మనసులో మాట**

రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ సందర్భాల్లో మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు పోలీసులు ఊరటనిచ్చారు. రూరల్ ఎస్ఐ జి. అనిల్ కుమార్ ప్రత్యేక శ్రద్ధ వహించి, పోలీస్ శాఖలోని అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి సుమారు 12 మొబైల్ ఫోన్లను విజయవంతంగా రికవరీ చేశారు. పోయిన ఈ మొబైల్స్ ను తమిళనాడు, ఉత్తరప్రదేశ్, ఒడిస్సా తదితర సుదూర ప్రాంతాల నుంచి గుర్తించి వెనక్కి రప్పించారు. అనంతరం వీటిని పోలీస్ స్టేషన్ లో సంబంధిత బాధితులకు ఎస్ఐ స్వయంగా అప్పగించారు. పోయిన తమ ఫోన్లు తిరిగి దొరకడంతో బాధితులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ అనిల్ కుమార్ బాధితులతో మాట్లాడుతూ ప్రజలు తమ సెల్ ఫోన్ల భద్రత పట్ల అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రస్తుత రోజుల్లో మొబైల్స్ పోగొట్టుకున్న వారిలో ఎక్కువ మంది సులభంగా సైబర్ నేరాలకు గురవుతున్నారని ఆయన గుర్తు చేశారు. ఫోన్లలో ఉండే వ్యక్తిగత, బ్యాంకింగ్ సమాచారం సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కకుండా అప్రమత్తంగా ఉండాలని, మొబైల్ పోయిన వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.

# నేడే జాతీయ లోక్ అదాలత్

- సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయమూర్తి రమేష్ పిలుపు

**నరసరావుపేట, జూలై 10 (మనసులో మాట)::**

స్థానిక న్యాయస్థాన ప్రాంగణంలో శనివారం నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని నరసరావుపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి రమేష్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం న్యాయ సేవాధికార సంస్థ ఒక అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ సందర్భంగా జిల్లా న్యాయమూర్తి మాట్లాడుతూ కోర్టులలో దీర్ఘకాలంగా పరిష్కారం కాకుండా పెండింగ్‌లో ఉన్న వివాదాలను ఉభయ పక్షాలు సామరస్యపూర్వకంగా, రాజీ మార్గం ద్వారా త్వరితగతిన ముగించుకోవడానికి లోక్ అదాలత్ ఒక చక్కని అవకాశమని పేర్కొన్నారు. నరసరావుపేట కోర్టుల పరిధిలోని అన్ని రకాల సివిల్ కేసులు, చట్టప్రకారం రాజీ పడటానికి వీలున్న క్రిమినల్ కేసులు, చెక్‌బౌన్స్ కేసులు, భార్యాభర్తల మధ్య మనస్పర్థలు, భరణం (జీవనభృతి) తగాదాలు, రెవెన్యూ వివాదాలతో పాటు కోర్టులో కేసు దాఖలు కావడానికి ముందున్న ముందస్తు (ప్రీలిటిగేషన్) వ్యాజ్యాలను కూడా ఈ అదాలత్‌లో ఇరువర్గాల అంగీకారంతో పరిష్కరించుకోవచ్చని ఆయన తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా వివాదాలను పరిష్కరించుకోవడం వల్ల కక్షిదారులకు విలువైన సమయం, ధనం ఆదా అవ్వడమే కాకుండా, కోర్టుల చుట్టూ తిరిగే మానసిక శ్రమ తప్పుతుందని న్యాయ సేవా కమిటీ వెల్లడించింది. అంతేకాకుండా, ఇరుపక్షాల మధ్య పగలు, ప్రతీకారాలు సమసిపోయి స్నేహపూర్వక వాతావరణం, సఖ్యత పెరుగుతుందని పేర్కొంది. కక్షిదారులు ఈ సువర్ణ అవకాశాన్ని ఉపయోగించుకొని తమ కేసులను శాంతియుత మార్గంలో ముగించుకోవాలని న్యాయమూర్తి కోరారు.



# మానవత్వం చాటుకున్న ఆటోడ్రైవర్లు

- **తోటి డ్రైవర్ కుటుంబానికి ఆర్ధిక సాయం**
- **అభినందించిన సీఐ పి. రమేష్**

**చిలకలూరిపేట జులై 10**
**మనసులో మాట**

అనారోగ్యంతో బాధపడుతున్న తోటి డ్రైవర్ కుటుంబానికి అండగా నిలిచి పేట ఆటో డ్రైవర్లు గొప్ప మానవత్వాన్ని చాటుకున్నారు. స్థానిక మదర్ థెరిస్సా ఆటో యూనియన్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆటో డ్రైవర్లందరూ స్పందించి విరాళాలు సేకరించారు. ఆ సేకరించిన ఆర్థిక సహాయాన్ని పేట అర్బన్ సీఐ పి. రమేష్ సమక్షంలో బాధిత కుటుంబానికి అందజేశారు.

ఈ సందర్భంగా సీఐ పి. రమేష్ ఆటో డ్రైవర్ల ఉదారతను ప్రత్యేకంగా కొనియాడారు. తోటి డ్రైవర్ కు ఆరోగ్య సమస్య వచ్చిందని తెలియగానే వెనువెంటనే స్పందించి, అందరూ కలిసికట్టుగా ఇలా సహాయం చేయడం ఎంతో స్ఫూర్తిదాయకమని ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో అర్బన్, ఎస్సైలు హజరత్తయ్య, సోమేశ్వరరావు, మదర్ థెరిస్సా ఆటో యూనియన్ ప్రతినిధులు మరియు పలువురు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.



# నియోజకవర్గ అభివృద్ధిని చూసి ఓర్వలేని వైసీపీ నాయకులు

**రేపల్లె జులై 10 మనసులోమాట**

ఓటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి రేపల్లె నియోజకవర్గాన్ని రాష్ట్ర మంత్రి అనగాని సత్య ప్రసాద్ ఇప్పటికే 1800 కోట్లతో అభివృద్ధి చేశారని టిడిపి నాయకులు జీవి నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధిని చూడలేని వైసీపీ నాయకులు అవాకులు చావాకులు పేలడం సమంజసం కాదన్నారు రేపల్లె నుండి నిజాంపట్నం వెళ్లే రహదారి తోలుతా నిధులు సక్రంగా రాకపోవడంతో మరల నిధులు తెప్పించి అదే కాంట్రాక్టర్ రహదారిని పూర్తి చేశారన్నారు ఏ ఒక్క కాంట్రాక్టర్ ఇబ్బందులు పడటం లేదని అన్నారు తెలుగుదేశం పార్టీ నాయకులు అన్న గాని శివప్రసాద్ పార్టీ కార్యక్రమాలలో పాల్గొనడంలో ఎటువంటి తప్పు లేదని ఆయన తేల్చి చెప్పారు వైఎస్ఆర్సిపి రేపల్లె నియోజకవర్గం సమన్వయకర్త పీతా నాగమోహన్ విషయం తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందని అభివృద్ధికి చేతనందించాలి కానీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం పీతా నాగమోహన్ కు సమంజసం కాదని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పంతాన్ని మురళీధర్. తా తా ఏడుకొండలు. పట్టణ టిడిపి అధ్యక్షుడు మేక రామకృష్ణ టిడిపి నాయకులు పాల్గొన్నారు

# ఓటర్ల జాబితా సవరణ (సర్) పై ప్రజల్లో భయాలను పోగొట్టాలి

**చిలకలూరిపేట జూలై 10**
**మనసులో మాట**



దేశవ్యాప్తంగా, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో జరుగుతున్న 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' (సర్) కార్యక్రమం పై ఓటర్లలో నెలకొన్న అపోహలను, భయాలను ఎన్నికల సంఘం తక్షణమే తొలగించాలని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎం. రాధాకృష్ణ డిమాండ్ చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణ, ఆధార్ అనుసంధానం తదితర అంశాలపై పలు కీలక వ్యాఖ్యలు చేశారు.

**ప్రజాధనం ఆదా చేయొచ్చు**

ఎస్ఐఆర్ (సర్) ప్రక్రియ కోసం దేశవ్యాప్తంగా సుమారు పదివేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని ఖర్చు చేస్తున్నారని ఆయన తెలిపారు. దేశంలో మొత్తం 99 కోట్ల మంది ఓటర్లు ఉండగా, ఇప్పటికే 70 కోట్ల మంది తమ ఓటరు గుర్తింపు కార్డును ఆధార్‌తో అనుసంధానం చేసుకున్నారని గుర్తుచేశారు. మిగిలిన 29 కోట్ల మందికి కూడా ఆధార్ లింక్ ప్రక్రియను పూర్తి చేస్తే, ఒకరికి ఒకే చోట ఓటు ఉంటుందని, దీనివల్ల దొంగ ఓట్లను అరికట్టడమే కాకుండా వేలాది కోట్ల రూపాయల ఖర్చును ఆదా చేయవచ్చని ఆయన సూచించారు.

**పేదల ఓట్లు గల్లంతయ్యే ప్రమాదం**

ఈ సవరణ ప్రక్రియలో కొన్ని సామాజిక వర్గాల ఓట్లను ఉద్దేశపూర్వకంగా తొలగిస్తారనే ఆందోళన ప్రజల్లో ఉందని రాధాకృష్ణ పేర్కొన్నారు. ముఖ్యంగా సొంత ఇల్లు లేని పేదలు, అద్దె ఇళ్లలో నివసించే వారు తరచూ ఇళ్లు మారుతుంటారని, కేవలం డోర్ నంబర్ మారినంత మాత్రాన వారి ఓటు హక్కును ఎలా తీసేస్తారని ఆయన ప్రశ్నించారు. అలాగే తండ్రి పేరు బదులు భర్త పేరు నమోదు కావడం, పుట్టిన తేదీల్లో తప్పులు దొర్లడం వంటి చిన్న చిన్న పొరపాట్లను ఆధార్ అనుసంధానం ద్వారా సులభంగా సరిదిద్దవచ్చన్నారు. గతంలో బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో భారీగా ఓట్లు గల్లంతైన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు.

**బయోమెట్రిక్ విధానం అమలు చేయాలి**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా ప్రజలకు కల్పించిన సార్వభౌమాధికారమైన 'ఓటు హక్కు'ను కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందన్నారు. బూత్ లెవెల్ అధికారులు ( బి ఎల్ ఓ) కూడా చిన్న పొరపాటు జరిగితే తమ ఉద్యోగాలకు ఎక్కడ ముప్పు వస్తుందోనని భయాందోళనల మధ్య పనిచేస్తున్నారని తెలిపారు. ఎన్నికల సమయంలో బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేస్తే ఫేక్ ఓట్లకు పూర్తిగా చెక్ పెట్టవచ్చని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో రాజకీయ పార్టీలు ఇస్తున్న సలహాలు, సూచనలను ఎన్నికల సంఘం పరిగణనలోకి తీసుకోవాలని, పారదర్శకంగా వ్యవహరించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని రాధాకృష్ణ డిమాండ్ చేశారు.

# ప్రజాస్వామ్య రక్షణకు ఓకే ఒక్క వజ్రాయుధం" మీ ఓటు "యాగంటి

**మాచర్ల జులై : 10**
**(మనసులో మాట)**

ఓటు కోల్పోతే... ప్రజాస్వామ్యంలో మీ విలువ కోల్పోయినట్టే... యాగంటి..!

జులై 14లోపు ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించి ఓటు హక్కును కాపాడుకోండి.. - టీడీపీ సీనియర్ నాయకులు యాగంటి మల్లికార్జున రావు..

"ప్రజాస్వామ్యానికి అసలైన బలం ప్రజల ఓటు. ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండటం దేశ భవిష్యత్తుకు అత్యంత కీలకం. ఓటు హక్కును కాపాడుకోవడం ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధ బాధ్యత" యాగంటి అన్నారు...

మాచర్ల పట్టణంలోని రైల్వే స్టేషన్ లో వున్నా సచివాలయాన్ని సందర్శించిన ఆయన, అక్కడి బీఎల్ఓల తో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు... అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, జూలై 14వ తేదీలోపు ప్రతి అర్హుడైన ఓటరు ఎన్యూమరేషన్ ఫారాన్ని పూర్తి చేసి సంబంధిత బీఎల్ఓలకు అందజేసి తమ ఓటు హక్కును కొనసాగించుకోవాలని పిలుపునిచ్చారు...

ప్రజాస్వామ్య వ్యవస్థకు వెన్నెముక ఓటు ఆ ఓటు హక్కును ప్రతి ఒక్కరూ కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని తెలుగుదేశం పార్టీ ఆ బాధ్యత వుంది అని అన్నారు....

కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘాల ఆదేశాల మేరకు చేపట్టిన ఈ సర్ కార్యక్రమం అత్యంత కీలకమైనదని తెలిపారు. జూలై 14వ తేదీ లోగా ప్రతి ఇంటికి వెళ్లి బిఎల్ఓ లు ఇచ్చే ఇనుమురేషన్ ఫార్మ్ ను ప్రతి కుటుంబ సభ్యుడు తప్పనిసరిగా నింపాలని సూచించారు.

"గత వైసీపీ పాలనలో రాజకీయ కక్షతో వేలాది మంది ఓట్లను అక్రమంగా తొలగించారు. మళ్లీ అలాంటి అన్యాయం జరగకుండా ఉండాలంటే ఇప్పుడు మనం అప్రమత్తంగా ఉండాలి. 18 ఏళ్లు నిండిన ప్రతి యువకుడు, ప్రతి కుటుంబంలోని సభ్యుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూసుకోవాలి. ఒకవేళ పేరు లేకపోతే వెంటనే బిఎల్ఓ కు దరఖాస్తు చేసుకోవాలి" అని స్పష్టం చేశారు...

"ప్రజాస్వామ్యం బతకాలంటే ప్రతి ఓటు లెక్కలో ఉండాలి. మన హక్కుల కోసం, మన పిల్లల భవిష్యత్తు కోసం ఈ అవకాశాన్ని వదులుకోవద్దు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించి, ఈ కార్యక్రమాన్ని 100% విజయవంతం చేయాలి" అని యాగంటి మల్లికార్జున రావు గారు పిలుపునిచ్చారు...

"ఓటు అనేది ఒక సాధారణ గుర్తింపు కాదు... అది రాజ్యాంగం ద్వారా ప్రజాస్వామ్యాని కాపాడడానికి ఇచ్చిన ఒక్క వజ్రాయుధం...ఒక్కో ఓటు దేశ దిశను నిర్ణయించే శక్తి కలిగి ఉంటుంది. కాబట్టి ప్రతి కుటుంబం అప్రమత్తంగా ఉండి, తమ పేర్లు ఓటరు జాబితాలో ఉన్నాయో లేదో ధృవీకరించుకోవాలి. అవసరమైన ఫారాలను గడువులోగా సమర్పించి ఓటు హక్కును పరిరక్షించుకోవాలి" అని ఆయన అన్నారు...

ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి పౌరుడు బాధ్యతతో ముందుకు రావాలని, ఓటు హక్కు విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వొద్దని అని యాగంటి ప్రజలకు విజ్ఞప్తి చేశారు... జులై 21వ తారీఖునా ప్రకటించే ముసాయిథి ఓటర్ లిస్ట్ లో మీ ఓటు లేకపోతే మీరు ఓటు హక్కు కోల్పోయినట్టే అని వెల్లడించారు..

సమయం కేవలం నాలుగు రోజులు మాత్రమే ఉంది కాబట్టి అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు కల్పించడానికి బిఎల్వోలు,బిఎల్ఎలు లు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు..

ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమెర దుర్గారావు గారు ,స్థానిక TDP నాయకులు, కార్యకర్తలు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.









# లేనినిబంధనల పేరుతో రైతుల్ని భయాందోళనకు గురిచేస్తూ ప్రభుత్వలక్ష్యాలనునీరుగార్చకండి : ప్రత్తిపాటి

- తమ భూముల్లో బోర్లు వేసుకోవడానికి కొందరు అధికారులు ఎన్.వో.సీలు అడుగుతున్నారన్న రైతుల ఫిర్యాదుపై కలెక్టర్ తో మాట్లాడిన ప్రత్తిపాటి.
- ఎవరికీ ఎలాంటి ఎల్.వో.సీలు సమర్పించాల్సిన అవసరం లేదన, ఓల్టా చట్టం నిబంధనల ప్రకారం బోర్లు వేసుకుంటే సరిపోతుందని రైతులకు స్పష్టత నిచ్చిన ప్రత్తిపాటి.
- పీఎం కిసాన్ నిధులు జమకాలేదన్న రైతుల అభ్యర్థనను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన ప్రత్తిపాటి.
- సాంకేతిక సమస్యలు పరిష్కరించి, త్వరలోనే రైతులకు నిధులందిస్తామని కలెక్టర్ హామీ.
- 'సర్' పై కావాలనే వైసీపీ దుష్ప్రచారం.. సొంతపార్టీ బీఎల్ఏలు సేకరించిన సమాచారాన్ని బీఎల్ఓలు డిజిటలైజ్ చేస్తుంటే.. ఓట్లెలా తొలగిస్తారు : ప్రత్తిపాటి.
- ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్)లో ప్రత్తిపాటి.

**చిలకలూరిపేట జూలై 10 మనసులో మాట**



ప్రభుత్వ ఉద్దేశం, లక్ష్యాలను కొందరు ప్రభుత్వాధికారులు, సిబ్బంది నీరుగారుస్తున్నారని, లేని నిబంధనల పేరిట ప్రజల్లో భయాందోళన రేకెత్తిస్తున్నారని, వారిపై కలెక్టర్ కు ఫిర్యాదు చేశామని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) నిర్వహించారు. ప్రజలందించిన అర్జీలను పరిశీలించిన ప్రత్తిపాటి సంబంధిత అధికారులతో మాట్లాడి, అర్జీదారులను ఇబ్బంది పెట్టకుండా సకాలంలో సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు, కొందరు రైతులు తమ భూముల్లో బోర్లు వేసుకోవడానికి అధికారులు ఎన్.వో.సీలు అడుగుతున్నారని, అలానే తమకు ఇంకా పీఎంకిసాన్ నిధులు జమకాలేదన్న మరికొందరు రైతుల సమస్యలపై ప్రత్తిపాటి, పల్నాడు కలెక్టర్ తో మాట్లాడారు. ఆమె నుంచి రైతులకు స్పష్టమైన భరోసా ఇప్పించిన ప్రత్తిపాటి.. సమస్య పరిష్కరించే బాధ్యత తనదని వారికి ధైర్యం చెప్పారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు.

బోర్లు వేసుకోవడానికి ఎలాంటి ఎన్.వో.సీలు అక్కర్లేదు.అధికారులు లేనిపోని నిబంధనలతో రైతుల్ని భయాందోళనకు గురి చేయడం సరికాదు.

రైతులు తమ భూముల్లో కొత్తగా బోరు వేయించుకోవాలంటే తహసీల్దార్, లేదా భూగర్భ జలవనరుల విభాగం తరుపున ఎన్.వో.సీ ఇవ్వాలని కొందరు అధికారులు తప్పుదారి పట్టిస్తున్నారని, ఓల్టా చట్టం ప్రకారం భూగర్భ జలాలున్న చోట బోర్లు వేసేలా చూడాలనే నిబంధన ఉందిగానీ, ఇంకెలాంటి అభ్యంతరాలు లేవని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. కొందరు రైతులు ఈ విధంగా ఎన్.వో.సీ అడుగుతున్నారని, తన దృష్టికి తీసుకొచ్చారని, ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకొచ్చేలా ఈ విధమైన భయాందోళనలు రేకెత్తించవద్దని వారికి సూచిస్తున్నామన్నారు. ఈ విధంగా ఎలాంటి ఎన్.వో.సీ నిబంధనలు లేవని కలెక్టర్ కూడా స్పష్టంగా చెప్పారని ప్రత్తిపాటి తెలిపారు. పీఎం కిసాన్ నిధులు అందలేదన్న రైతుల ఫిర్యాదుని పరిష్కరిస్తామని కలెక్టర్ చెప్పారు పీఎం కిసాన్ యోజనఅన్నదాతా సుఖీభవ పథకంలో భాగంగా ఇటీవల విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వ సాయం తమకు అందలేదని కొందరురైతులు ఫిర్యాదు చేశారని, సమస్యను వెంటనే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని, త్వరలోనే సమస్య పరిష్కరిస్తామని ఆమె హామీ ఇచ్చారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. ఇప్పటికే 22 సార్లు పీఎం కిసాన్ సాయం పొందిన రైతులకు, 23వ సారి అందకపోవడంపై విచారణ చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారని ప్రత్తిపాటి చెప్పారు. 2019 ఆగస్ట్ కు ముందు ఉన్న అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే పీఎం కిసాన్ యోజన సాయాన్ని కేంద్ర ప్రభుత్వం అందిస్తోందన్నారు.

'సర్' పై కావాలనే వైసీపీ తప్పుడు ప్రచారం 'సర్' పై వైసీపీ కావాలనే తప్పుడు ప్రచారం చేస్తోందని, బీఎల్ ఏలు ఇంటింటికీ తిరిగి ఎన్యుమరేషన్ ఫామ్ లు అందించి, ఓటర్లు అందించిన సమాచారాన్ని బీఎల్ఓలకు అందిస్తే, ఆ వివరాలను పున:పరిశీలించి డిజిటలైజ్ చేస్తున్నారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. తమ పార్టీల బీఎల్ఏలు ఓటర్ల సమాచారం సేకరించి, పూర్తిగా డిజిటలైజ్ చేస్తుంటే వైసీపీ దుష్ప్రచారం చేయడం ఏమిటని ప్రత్తిపాటి ప్రశ్నించారు. నిజంగా అర్హుల ఓట్లు తొలగిస్తే, ఆ పార్టీనేతలు ఆధారాలతో సహా ఈసీకి ఫిర్యాదు చేయవచ్చని ఆయన సూచించారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ తేళ్ల సుబ్బారావు, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, టీడీపీ నాయకులు మద్దిబోయిన శివ, కొత్త కోటేశ్వరరావు, గట్టినేని రమేష్, పిల్లి కోటేశ్వరరావు, బేరింగ్ మౌలాలి, బీజేపీ నాయకులు గట్టా హేమ, సి.వి.ఏ.పి యూనిట్ సయ్యద్ మహమ్మద్ అలీ, టీడీపీ నాయకులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఈనెల 14న వినుకొండలో బిఎస్ఎఫ్ జోనల్ సమావేశాలు

**వినుకొండ -జూలై 10,, (మనసులో మాట )**

బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్రవ్యాప్త కార్యక్రమంలో భాగంగా ఈనెల 14వ తేదీన గుర్రం జాషువా జోన్ 3పరిధి లోని ప్రకాశం,మార్కాపురం, పల్నాడు,బాపట్ల జిల్లాల జోనల్ సమావేశం వినుకొండ పట్టణంలో నిర్వహిస్తున్నట్లు పల్నాడు జిల్లా కో కన్వీనర్ ఎం. రాఘవ రాజు తెలిపారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతం కుమార్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేరేళ్ల రాజు, పల్నాడు జిల్లా అధ్యక్షులు బూదాల బాబురావు, లతోపాటు నాలుగు జిల్లాల పార్టీ అధ్యక్షులు పాల్గొంటారని రాఘవ రాజు తెలిపారు. వినుకొండ పట్టణంలోని అవ్వారు ఫంక్షన్ హాల్ నందు 14వ తేదీ ఉదయం 10 గంటలకు ఈ సమావేశాలకు జూన్ 3 పరిధి లోని జిల్లాల కు చెందిన విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.




## కుంచనపల్లి ఎంపియుపి స్కూల్ కి 50,000/ వేల రూ... విలువ గల 2 ప్యూరిఫై వాటర్ మిషన్ల,1 బీరువా బహుకరించిన కాజా వెంకటేశ్వరరావు

**తాడేపల్లి జూలై 10 (మనసులో మాట)::**

రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, క్రెడై అమరావతి చాప్టర్ ఉపాధ్యక్షులు, కుంచనపల్లి శ్రీ గంగా అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ కాజా వెంకటేశ్వరరావు పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం ఎంపీఎంసీ పరిధిలోని కుంచనపల్లి మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలకు 50వేల రూపాయల విలువగల వాటర్ ప్యూరిఫైయింగ్ మిషన్లు 2, ఒక బీరువా బహుకరించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు పండ్లు బిస్కెట్లు చాక్లెట్స్ పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో క్రెడై చైర్మన్ నాగమల్లేశ్వరరావు,క్రెడై వైస్ ప్రెసిడెంట్ కె.వెంకటేశ్వరరావు, అధ్యక్షులు ఎల్.నాగేశ్వరరావు, జనరల్ సెక్రటరీ ప్రశాంత్, క్రెడై వైస్ ప్రెసిడెంట్ పూర్ణ,జాయింట్ సెక్రటరీ పి. వెంకటేశ్వరావు, మెంబెర్స్ అనిల్ కుమార్,సి ఎస్ ఆర్ కమిటీ కన్వీనర్ పి.శ్రీనివాస్, ఎం సి మెంబెర్స్ కె. ఆంజనేయులు,కె. సుదీర్, తదితరులు పాల్గొన్నారు.

## దుర్గి సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్కు అంతరాయం

**దుర్గి జూలై 10 (మనసులో మాట)**

దుర్గి మండలం లోని ప్రజలకు తెలియజేయునది ఏమనగా రేపు అనగా 11.07.2026న రెండవ శనివారం సందర్భంగా RDSS పనుల నిమిత్తం 33/11KV సబ్ స్టేషన్ దుర్గి పరిధిలోని దుర్గి,ఓబులేశుపల్లె , జంగమేశ్వరపాడు గ్రామాలకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు మరియు మండలం లోని ఇతర సబ్ స్టేషన్స్ లో మరమ్మతుల నిమిత్తం మిగతా గ్రామాలకు, ఉదయం 10 గంటల నుండి 12 గంటలకు వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలదని అసిస్టెంట్ ఇంజనీర్ జి సీతారాం తెలిపారు. కావున ఈ విషయాన్ని గమనించి విద్యుత్ వినియోగదారులు విద్యుత్ శాఖకు సహకరించవలసిందిగా కోరారు.



# ఇసుకపల్లి చేనేత వస్త్రాల విక్రయ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

- **చేనేత వస్త్రాలను కొనుగోలు చేసిన జిల్లా కలెక్టర్**

**రేపల్లె జులై 10 మనసులోమాట**

ప్రజా సమస్యల అర్జీ పై క్షేత్ర స్థాయిలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వి. అర్జీ దారునికి పరిష్కార మార్గాన్ని చూపారు. శుక్రవారం, రేపల్లె నియోజకవర్గం, రేపల్లె మండలంలో, ఇసుకపల్లి గ్రామంలోని శ్రీ భ్రమరాంబ చెన్న మల్లేశ్వర స్వామి వారి పురాణ కాలక్షేప మండపంలో నియోజకవర్గస్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. వి ప్రజల నుండి స్వయంగా అర్జీలను స్వీకరించారు. పాలడుగు వెంకటేశ్వర్లు అర్జీకు స్పందించి ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. పాలడుగు వెంకటేశ్వర్లు సమస్య పరిష్కారానికి సంబంధించి వారి వివరములను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి రేపల్లె రెవెన్యూ డివిజన్ అధికారి వారి కార్యాలయంలో ఆన్లైన్ ద్వారా మరియు పాలడుగు వెంకటేశ్వర్లు వారి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి అర్జీదారుని సమస్యపై అర్జీదారునితో ఫోన్ ద్వారా సంప్రదించి వారి సమస్యపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం వారి భూ సమస్య వివాదం మరియు స్థానిక గొడవల విషయాలపై చెరుకుపల్లి ఎస్ హెచ్ ఓ వారితో ఫోన్లో సంభాషణ జరిపి అర్జీ దారుని సమస్యను వివరించి అనంతరం అర్జీదారున్ని పిలిపించి వారితో చర్చించి అందులోని అంశాలపై అర్జీదారునికి ఎండార్స్మెంట్ ఇవ్వాలని ఆయన ఎస్ హెచ్ ఓ ను ఆదేశించారు. ఈ సంభాషణ అంతయు అర్జీదారునికి వివరించి వారిని కలెక్టర్ సంతృప్తిపరిచారు.

అనంతరం ఇసుక పల్లి గ్రామంలోని చేనేత పారిశ్రామికుల సహకార ఉత్పత్తి కేంద్రమును జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన వస్త్రాల యొక్క నాణ్యతను, అక్కడ లభ్యమయ్యే వస్త్రాల యొక్క వివరాలను తెలుసుకొని వారి ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు ఆయన వస్త్రాలను కొనుగోలు చేశారు.

ఈ కార్యక్రమంలో రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీదేవి, ఫోన్ సంభాషణ ద్వారా అర్జీదారుడు మరియు చెరుకుపల్లి ఎస్ హెచ్ ఓ, చేనేత జౌళి అభివృద్ధి అధికారి సిహెచ్ ప్రశాంత్, నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారి మాధవి మరియు తదితరులు పాల్గొన్నారు.





# చంద్రబాబు అనుభవంముందుచూపుతో ప్రజలకుసంక్షేమపథకాలురాష్ట్రానికిఅభివృద్ధి

- **జగన్ రాష్ట్రంపై మోపిన అప్పులభారాన్ని తగ్గిస్తూనే, చంద్రబాబు ప్రతి గడపకు ప్రభుత్వ పథకాలు అందిస్తున్నారు.**
- **చెంగిజ్ ఖాన్ పేటను పంచాయతీగా విభజించాకే, స్థానిక ఎన్నికలు నిర్వహిస్తాం**
- **చెంగిజ్ ఖాన్ పేటలో రూ.15 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు, డ్రైన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ప్రత్తిపాటి.**

**యడ్లపాడు జులై 10 మనసులో మాట**

నియోజకవర్గాన్ని, ప్రజల్ని గత పాలకులు గాలికి వదిలేస్తే, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం కేవలం రెండేళ్లలోనే ప్రజాసమస్యల్ని పరిష్కరించి, ఊహించలేని అభివృద్ధి సాధించిందని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు.

శుక్రవారం ఆయన మండలం లోని చెంగిజ్ ఖాన్ పేట పంచాయతీ బన్నీపురంలో రూ.15 లక్షలతో నిర్మించే సీసీరోడ్డు, డ్రైన్లకు గ్రామస్తులతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. చంద్రబాబు అనుభవం.. ముందుచూపుతో ప్రతి గడపకు ప్రభుత్వ పథకాలు జగన్ రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చి, ప్రజలపై భారం మోపితే, చంద్రబాబు తన అనుభవం, ముందు చూపుతో రుణ భారాన్ని తగ్గిస్తూ.. ప్రజలకు సంక్షేమ పథకాలు, రాష్ట్రానికి అభివృద్ధిని అందిస్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు. ప్రభుత్వ పథకం అందని గడప లేదని, ప్రతి కుటుంబానికి క్రమం తప్పకుండా ఏదో ఒక రూపంలో ప్రభుత్వ సాయం అందుతోందన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్ లు ప్రజా సంక్షేమం.. రాష్ట్రాభివృద్ధి కోసం పడుతున్న కష్టాన్ని అందరూ గుర్తించాలన్నారు. ప్రజలు కూటమి ప్రభుత్వ సుపరిపాలన, జగన్ విధ్వంసపాలనకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని గమనించి, సుదీర్ఘకాలం చంద్రబాబు నాయకత్వానికే మద్ధతు తెలపాలని ఎమ్మెల్యే సూచించారు. చౌడవరం ఎన్.హెచ్ నుంచి కొండవీడు కోటకు నేరుగా రోడ్డు మార్గం నిర్మించబోతున్నామని, త్వరలోనే ఈ ప్రాజెక్టు అమల్లోకి వచ్చి, చెంగిజ్ ఖాన్ పేట వేగంగా అభివృద్ధి చెందుతుందని ప్రత్తిపాటి తెలిపారు. చెంగిజ్ ఖాన్ పేట, వంకాయలపాడు, గోపాలపురం పంచాయతీలను ప్రత్యేకంగా విభజించాకే స్థానిక ఎన్నికలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, టీడీపీ నాయకులు తులవ మాణిక్యాలరావు, ఆదిశేషు, ఈ అంజినేయులు, సి.హెచ్ నాగేశ్వరరావు, షేక్ బుడే, లుదేష్, ఆన్సర్, పాస్టర్, నరసింహారావు, నారాయణ, డి.ఈ బాల కుమార్, ఎంపీడీవో హేమలత, లుర్ధు కుమార్, అధికారులు, టీడీపీ నాయకులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# మనసులో మాట వార్తకు స్పందించిన కారంపూడి ప్రత్యేక అధికారి ఘంటా శ్రీనివాసరెడ్డి

**కారంపూడి, జూలై 10, ( పల్నాడు జిల్లా ) మనసులో మాట :**

గత మంగళవారం మనసులో మాట పత్రికలో వచ్చిన "డంపింగ్ యార్డులను మరిపిస్తున్న కారంపూడి పట్టణ వీధులు" అనే వార్తకు స్పందించిన అధికారులు. "సర్" కార్యక్రమంలో తలమునకలై,తీరిక లేకుండా తిరుగుతున్న సమయంలో కూడా మనసులో మాట వార్త పత్రికలో వచ్చిన వార్తకు స్పందించిన కారంపూడి పట్టణ ప్రత్యేక అధికారి మరియు మండల అభివృద్ధి అధికారి ఘంటా శ్రీనివాస రెడ్డి స్పందించి ఎన్టీఆర్ బొమ్మ వద్ద నుండి అంకాలమ్మ గుడి వైపు వచ్చే వీధిలో ప్రమాద భరితంగా ఉన్న కంకర్ ను తొలగించడం, మరియు ఆర్ అండ్ బి దాచేపల్లి రోడ్డులో దుర్వాసనలను వెదజల్లుతూ, రోడ్డుపై కుంటలను మరిపించే విధంగా ఉన్న మురుగునీటి కుంటలను, చెత్తతో కూరుకుపోయిన తూములను సైతం, పాత టైర్లు వేసి ట్రాక్టర్లతో లాగించి తూములలో అడ్డుగా ఉన్న చెత్త, ప్లాస్టిక్ బాటిల్స్ ను తొలగించి అటు ఎస్సీ వర్గీయుల సమాధుల స్మశానంలోకి మురుగునీరు వెళ్ళనువ్వకుండా ఆ పరిసర ప్రాంతమంతా కూడా పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకొని, బాటసారు లకు వాహ


డంపింగ్ యార్డ్ లను మరిపిస్తున్న కారంపూడి పట్టణ వీధులు

నదారుల బాధలను తీర్చినందుకు, మరీ ముఖ్యంగా ఎస్సీ వర్గీయుల స్మశానంలోకి మురుగునీరు వెళ్ళనీయకుండా చర్యలు తీసుకున్నందుకు ప్రత్యేక అధికారి మరియు ఎంపీడీవో ఘంటా శ్రీనివాస్ రెడ్డికి ఆ ప్రాంత వాసులు, మరి ముఖ్యంగా ఎన్టీఆర్ విగ్రహం వద్ద అంకాలమ్మ గుడి వైపు వెళ్లే ద్విచక్ర వాహనదారులు, పాదచారులు అక్కడ ఉన్న కంకరరాళ్లను తొలగించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**తెనాలి,జూలై10(మనసులో మాట)**

నేడు డి1,డి 2 మరియు డి 3 సెక్షన్ పరిధి లో గల 33 కె.వి. మరియు 11కె.వి. లైన్ మరమత్తులు జరుగుతున్న కారణంగా తెనాలి టౌన్, రూరల్ కాలనీ ప్రాంతాలలో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫర నిలిపివేయబడుతుందని ఎ.పి. సి.పి.డి.సి.యల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బోరుగడ్డ అశోక్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

వినియోగదారులు గమనించి డిపార్టుమెంటుకు సహకరించగలరని కోరారు.





# అంగన్వాడీలకు రూ.26 వేల కనీస వేతనం,సామాజిక భద్రత కల్పించాలి సిఐటియు డిమాండ్

- పల్నాడు జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడించిన వందలాది మంది అంగన్వాడీలు
- బీఎల్ఓ సహాయక విధుల నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని వినతి
- నరసరావుపేటలో భారీ ర్యాలీ, బహిరంగ సభ

**నరసరావుపేట, జూలై 10 (మనసులో మాట)::** అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లకు నెలకు రూ.26 వేల కనీస వేతనంతో పాటు పెన్షన్, పీఎఫ్, ఈఎస్ఐ వంటి సామాజిక భద్రతా సౌకర్యాలను తక్షణమే అమలు చేయాలని సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. ఆంజనేయులు నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అఖిల భారత కోర్కెల దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా అధ్యక్షురాలు ఏ.లక్ష్మీ ప్రసన్న, జిల్లా కార్యదర్శి శాంతమణి ఆధ్వర్యంలో వందలాది మంది అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు కలెక్టరేట్‌ను ముట్టడించారు. నరసరావుపేట పట్టణంలోని ధర్నా చౌక్ నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ వద్ద జరిగిన బహిరంగ సభలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయులు నాయక్ మాట్లాడుతూ ఐసిడిఎస్ ఏర్పడి ఐదు దశాబ్దాలు పూర్తయినా అంగన్వాడీలను కార్మికులుగా గుర్తించి తగిన వేతనాలు, భద్రత కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని గుజరాత్ హైకోర్టు ఇచ్చిన తీర్పును, గ్రాట్యుటీ అమలు చేయాలని సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాలను పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదన్నారు. 2019 నుంచి వేతనాల పెంపు జరగలేదని, 42 రోజుల చారిత్రాత్మక సమ్మె అనంతరం 2024 జూలైలో ప్రభుత్వం ఇచ్చిన లిఖితపూర్వక హామీ కూడా ఇప్పటికీ అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఓటర్ల పునర్వ్యవస్థీకరణ ప్రక్రియలో బీఎల్ఓలకు సహాయకులుగా అంగన్వాడీ కార్యకర్తలను నియమించే నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ఆంజనేయులు నాయక్ కోరారు. ఇప్పటికే పలు యాప్‌ల నిర్వహణతో తీవ్ర పనిభారం, మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటున్న అంగన్వాడీలపై ఎన్నికల విధులు, 'నవచేతన' యాప్ బాధ్యతలను మోపడం తగదన్నారు. రైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వై. రాధాకృష్ణ, పల్నాడు విజ్ఞాన కేంద్రం కార్యదర్శి అనుముల లక్ష్మీశ్వరరెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఐసిడిఎస్‌కు తగిన నిధులు కేటాయించకుండా లబ్ధిదారుల సంఖ్యను తగ్గించే విధానాలు అవలంబిస్తోందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయినా ఎన్నికల హామీలను అమలు చేయలేదన్నారు. 1972 గ్రాట్యుటీ చట్టం ప్రకారం సేవా కాలాన్ని పరిగణనలోకి తీసుకొని పదవీ విరమణ ప్రయోజనాలను అందరికీ సమానంగా వర్తింపజేయాలని, మధ్యలో ఉద్యోగం మానేసిన వారికి, విధి నిర్వహణలో మరణించిన వారి కుటుంబాలకు కూడా చట్టబద్ధమైన ప్రయోజనాలు కల్పించాలని డిమాండ్ చేశారు. హెల్పర్ల ప్రమోషన్లలో ఐదేళ్ల సీనియారిటీ నిబంధనను సవరించాలని, మినీ కేంద్రాలను మెయిన్ కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేయాలని, పెండింగ్ టీఏ బిల్లులను వెంటనే చెల్లించాలని కోరారు. ధర్నా నిర్వహణపై ముందస్తు సమాచారం ఇచ్చినప్పటికీ, రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు జె.కృష్ణకిరణ్ జిల్లాలో పర్యటిస్తూ ఆందోళనను అడ్డుకునే ప్రయత్నం చేయడం తగదని నాయకులు విమర్శించారు. అనంతరం యూనియన్ నాయకులు జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్.. అంగన్వాడీలను బీఎల్ఓలకు సహాయంగా ఉంచే అంశంపై సానుకూలంగా స్పందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు డి.శివకుమారి, షేక్ సిలార్ మసూద్, హనుమంత రెడ్డి, పేరుబోయిన వెంకటేశ్వర్లు, తెలకపల్లి శ్రీనివాస రావు, సూరిబాబు, రాజకుమార్, యూనియన్ నాయకులు జయలక్ష్మి, కవిత, శివపార్వతి, సావిత్రి, నిర్మల, సాయి, మాధవితో పాటు 400 మందికి పైగా అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లు పాల్గొన్నారు.

# మౌంట్ ఫోర్ట్ పాఠశాలలో పాఠశాల విద్యార్థుల క్యాబినెట్ ప్రమాణస్వీకారోత్సవం వేడుక ఘనంగా నిర్వహణ

**రేపల్లె జులై 10 మనసులోమాట**




రేపల్లె పట్టణంలోని స్థానిక మౌంట్ ఫోర్ట్ పాఠశాలలో వివిధ తరగతుల నుండి విద్యార్థి నాయకులు మరియు లిటరరీ, కల్చరల్, స్పోర్ట్స్, ఎడ్యుకేషన్, సోషల్ సర్వీస్ విభాగాలకు సంబంధించి నాయకులను ఎన్నుకొని వారి చేత ప్రమాణ స్వీకార వేడుక అత్యంత వైభవంగా శుక్రవారంనిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇండియన్ రైల్వే గుంటూరు డివిజన్ సీనియర్ కమర్షియల్ మేనేజర్ గారైన సిహెచ్. ప్రదీప్ మరియు గౌరవ అతిథిగా విజయవాడ సెయింట్ మ్యాథ్యూస్ పబ్లిక్ స్కూల్ వైస్ ప్రిన్సిపల్ రెవరెండ్ బ్రదర్ బాలా రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా గౌరవ ముఖ్య అతిథులు ప్రదీప్ విద్యార్థుల ఉద్దేశించి నాయకత్వం అనేది గౌరవంతో పాటు గొప్ప బాధ్యత అని, విద్యార్థులు నిజాయితీ, అంకితభావం, సమయపాలనతో పాటు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రెవరెండ్ బ్రదర్ కిరణ్ కుమార్ మరియు వైస్ ప్రిన్సిపల్ రెవరెండ్ బ్రదర్ ప్రదీప్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి పాఠశాల విద్యా ప్రమాణాలనుంచి వివరించారు

# కొల్లూరు మండలంలో నేడు విద్యుత్ కు అంతరాయం

**కొల్లూరు,జూలై 10(మనసులో మాట):**



కొల్లూరు, జువ్వలపాలెం, చిలుమూరు, ఈపూరులంక సబ్ స్టేషన్ కింద ఉన్న గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు కొల్లూరు ఇన్చార్జి ఏఈఈ సాయి రామకృష్ణ తెలిపారు. శుక్రవారం కొల్లూరులో ఆయన మాట్లాడుతూ విద్యుత్ మరమ్మత్తు పనులు జరుగుతున్నందున చిలుమూరులంక, సుగ్గుణలంక, ఈపూరులంక, చింతల్లంక, పెదలంక, తిప్పలకట్ట, జువ్వలపాలెం, కిష్కిందపాలెం, పోతార్లంక, తడికలపూడి, తురకపాలెం, తోకలవానిపాలెం, కొల్లూరు, తాడిగిరిపాడు, రావింకంపాడు, క్రాప, బోద్దులూరుపాడు, దోనెపూడి, చిన్నపులివర్రు ఈపూరు, చిలుమూరు, అనంతవరం లో నేడు అనగా రెండవ శనివారం విద్యుత్ సరఫరా ఉండదన్నారు. కావున విద్యుత్తు వినియోగదారులు తమకు సహకరించాలన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ముద్దాయికి 15 రోజుల జైలు శిక్ష

**దుర్గి జూలై 10 (మనసులో మాట)**



రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా దుర్గి పోలీసులు నిర్వహిస్తున్న డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో దుర్గి మండలం, ఆత్మకూరు గ్రామానికి చెందిన ముత్యాల శాంతి రెడ్డి మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడ్డాడు. దుర్గి పోలీస్ స్టేషన్ ఎస్.ఐ. గోపాల్ అతనిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసి, నిందితుడిని మాచర్ల IIవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి & II తరగతి న్యాయ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరిచారు. విచారణ అనంతరం న్యాయస్థానం నిందితునికి 15 రోజుల జైలు శిక్ష విధించింది. ఈ సందర్భంగా దుర్గి పోలీస్ స్టేషన్ ఎస్.ఐ. బి.గోపాల్ మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమే కాకుండా, ప్రమాదాలకు ప్రధాన కారణమని తెలిపారు. వాహనదారులు తమ కుటుంబ సభ్యుల భద్రతతో పాటు ఇతర రహదారి వినియోగదారుల ప్రాణాలను దృష్టిలో ఉంచుకుని మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు దుర్గి మండల పరిధిలో నిరంతరం కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# నేడు రేపల్లెలో విద్యుత్ సరఫరా నిలిపివేత

**రేపల్లె జులై 10 మనసులోమాట**

రెండవ శనివారంఅనగా నేడు 11వతేది ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు మరియు సాయంత్రం 3:30గంటల నుంచి రాత్రి 6:30గంటల వరకు రేపల్లె టౌన్ లో 33కే వి నూతన విద్యుత్ లైన్ ఏర్పాటు చేస్తున్నందున ఇసుకపల్లి, నిజాంపట్నం రోడ్డుకి ఇరువైపుల, మజీద్ సెంటర్, బస్టాండ్ సెంటర్, ఓపెన్ థియేటర్ వెనుక వైపు, సింగంబసవపున్నయ్యబజారు,ఎంసిఏ ఏరియా మరియు బేతపూడి, ఉయ్యూరువారిపాలెం గ్రామాల్లో విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడుతుంది. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించవలసినదిగా ఏ డీ ఈ శ్యామ్ సుందర్ బాబు తెలియజేశారు



## రేపల్లె పట్టణంలోని ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయాధికారి ఆకస్మికంగా తనిఖీ

**రేపల్లె జులై 10 మనసులోమాట**

రేపల్లె మండలంలో రేపల్లె పట్టణంలో ఉన్న ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయాధికారి ఏ. లక్ష్మి ఆకస్మికంగా సందర్శించి తనిఖీశుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు నూతన విధానంలో ఏ పి ఎ ఐ ఎం ఎస్ 2.0 యాప్ మరియు ఎల్ ఎఫ్ ఎం ఎస్ ద్వారా ఎరువుల విక్రయాలు ఎలా జరుగుతున్నాయో పరిశీలించారు. రైతుల వివరాలు నమోదు చేసే విధానం, బయోమెట్రిక్ మరియు ఓటీపీ ఆధారంగా ఎరువుల పంపిణీ ప్రక్రియను క్షుణ్ణంగా తనిఖీ చేసి, సంబంధిత రికార్డులను పరిశీలించారు. జిల్లా వ్యవసాయాధికారి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన విధానానికి అనుగుణంగా అన్ని ఎరువుల డీలర్లు తప్పనిసరిగా ఏ పి ఐ ఎం ఎస్ 2.0 మరియుఎల్ ఎఫ్ ఎం ఎస్ పోర్టళ్లలో నమోదు చేసుకుని, రైతులకు బయోమెట్రిక్ లేదా ఓటీపీ ధృవీకరణ అనంతరం మాత్రమే ఎరువులను విక్రయించాలని ఆదేశించారు. ఈ విధానం ద్వారా ఎరువుల పంపిణీలో పారదర్శకత పెరగడంతో పాటు అర్హులైన రైతులకు సకాలంలో ఎరువులు అందుబాటులో ఉంటాయని తెలిపారు.

ఈ తనిఖీలలో సహాయ వ్యవసాయ సంచాలకులు (ఏ డి ఏ ) శ్రీ వి. రమేష్ బాబు మండల వ్యవసాయాధికారి ఎ. మహేష్‌బాబు మరియు వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు...

## పట్టణ ప్రజలకు మున్సిపల్ కమిషనర్ పి శ్రీహరి బాబు విజ్ఞప్తి

- **తప్పనిసరి అయిన నీటి పొదుపు**

**చిలకలూరిపేట జులై 10 మనసులో మాట**



ఎల్ నినో ప్రభావం వల్ల దేశవ్యాప్తంగా, రాష్ట్రంలో రుతుపవనాలు విఫలమయ్యాయని, దీని కారణంగా నాగార్జున సాగర్, శ్రీశైలం, తుంగభద్ర వంటి ప్రాజెక్టులలో నీటి మట్టాలు ఏమాత్రం పెరగలేదని మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు తెలిపారు. నాగార్జున సాగర్ నిండితేనే కుడి కాలువ ద్వారా చిలకలూరిపేట పట్టణంలోని ఎస్.ఎస్ ట్యాంకులకు త్రాగునీరు సరఫరా అవుతుందని ఆయన వివరించారు. అయితే, ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల కారణంగా ప్రాజెక్టుల్లోకి నీరు రాలేదని స్పష్టం చేశారు.ప్రస్తుతం పట్టణ చెరువుల్లో ఉన్న నీటి నిల్వలు కేవలం మూడు నెలలకు మాత్రమే సరిపోతాయని కమిషనర్ వెల్లడించారు. ఈ మూడు నెలల తర్వాత కూడా వర్షాలు పడకపోతే, మనకు వేరే ప్రత్యామ్నాయ నీటి వనరులు లేనందున తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. రాబోయే రోజుల్లో నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉన్నందున, పట్టణ ప్రజలందరూ పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకుని ఇప్పటి నుంచే నీటిని పొదుపుగా వాడుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# మంత్రి సత్య ప్రసాధా లేక శివప్రసాద

- **రేపల్లె నియోజకవర్గం లో ఎవరు శాసనసభ్యులు అర్థం కాని పరిస్థితి**
- **అయోమయంలో నియోజకవర్గ ప్రజలు**



**రేపల్లె జులై 10 మనసులోమాట**

రేపల్లె నియోజకవర్గం లో శాసనసభ్యులు అనగాని సత్యప్రసాధా లేక వారి సోదరుడు శివప్రసాధా అని ప్రజలలోఆలోచన మొదలైందని వైఎస్ఆర్సిపి రేపల్లె నియోజకవర్గం సమన్వయకర్త పీఠ నాగమోహన్ కృష్ణ అన్నారు. శుక్రవారం వైఎస్ఆర్సిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇక్కడ శాసనసభ్యులు మంత్రిగా ఉన్నప్పటికీ పరిపాలన అంతా వారి సోదరుడు శివప్రసాద్ నడపటం ఆశ్చర్యంగా ఉందన్నారు నియోజకవర్గంలోని అధికారులు అందరూ శివప్రసాద్ కు వంగి వంగి దండాలు పెట్టే పరిస్థితి ఎందుకు వచ్చిందో అధికారులకు తెలియాలి అధికారులు అంతా పచ్చ చొక్కాలు తోడుకొని కార్యాలయాల్లో పనిచేయడం విడ్డూరంగా ఉందన్నారు దీనికి తోడు రేపల్లె పోలీస్ స్టేషన్ టిడిపి నాయకులకు సెటిల్మెంట్ చేసుకునే అడ్డగా మారిందని ఆయన అన్నారు డిఎస్పి ఆఫీసు టిడిపి కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్నప్పటికీ ఆ ప్రాంతంలో శివప్రసాద్ ఆధ్వర్యంలో దర్జాగా పేకాట ఆడటం వెనక మంత్రి హస్తం ఉందని ప్రజలు బాహాటంగానే నవ్వుకుంటున్నారు. శివప్రసాద్ ఆధ్వర్యంలో పేకాటలు కోడిపందాలు జోరుగా సాగుతున్న పోలీసులు అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదన్నారు నియోజకవర్గంలో టిడిపి నాయకులు ఆడింది ఆట పాడింది పాట లాగా సాగుతుందన్నారు ఇది కాక వైఎస్ఆర్సిపి అభిమానులు కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయించి శునకానందం పొందుతున్నారు అని అన్నారు వైఎస్ఆర్సిపి నాయకులు కేసులకు భయపడే పరిస్థితి లేదన్నారు ఇటీవల రేపల్లె మున్సిపాలిటీలోని 15,16 వార్డులలో 40 సంవత్సరాల నుంచి అక్కడే ఉంటూ చిన్న షాపులతో జీవనం కొనసాగిస్తున్న రెండు కుటుంబాలు గత కొద్ది రోజుల క్రితం ఆ వార్డులలో కాఫీ విత్ కేడర్ కార్యక్రమంలో భాగంగా రేపల్లె నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త పీటా నాగమోహన్ కృష్ణ నాయకులతో కలిసి ప్రజలతో మమేకమై తిరుగుతూ ఉన్న సమయంలో ఆ రెండు కుటుంబాల వారు మోహన్ కృష్ణకి శాలువాతో సన్మానించారని కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు తో వారి షాపులు పోరంబోకు పొలంలో ఉన్నాయని వాటిని కూల్చేయాలని మున్సిపల్ కమిషనర్ తో నోటీసులు జారీ చేయించడం జరిగింది. ఈ నోటీసుల జారీ విషయంపై కూటమి ప్రభుత్వాన్ని, మంత్రి అనగానే సత్య ప్రసాద్ ఆయన అన్న శివ ప్రసాద్ మరియు మున్సిపల్ కమిషనర్ పేదలపై చేస్తున్న ఆకృత్యాలను ఆపకపోతే ప్రజల పక్షాన నిలబడి న్యాయం చేకూరాల చేస్తామని రేపల్లె నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త పీటా నాగమోహన్ కృష్ణ హెచ్చరించారు. డబ్బు సంపాదనే లక్ష్యంగా మంత్రి సోదరుడు శివప్రసాద్ కోట్ల రూపాయలు దండుకుంటున్నారని ఆయన తెలియజేశారు. రానున్న ఎన్నికల్లో డబ్బుతోనే అధికారం చేపట్ట వచ్చుననే తలపుతో అందిన కాడికి దోచుకుంటున్నారని అన్నారు. రానున్నది వైసిపి ప్రభుత్వం అని జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయమని అధికారులు ఇప్పటైన తమ పద్ధతిని మార్చుకోవాలని లేకుంటే ఇబ్బందులు ఎదురవుతాయని ఆయన అన్నారు ఈ సమావేశంలో పట్టణ కన్వీనర్ కరేటి శేషగిరిరావు మండల కన్వీనర్ ఎం అనిల్ బాపట్ల జిల్లా అధికార ప్రతినిధి కే కృష్ణారెడ్డి వై మదన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజల సమస్యలు అధికారులు సమన్వయంతో పరిష్కరించాలి

**రేపల్లె జులై 10 మనసులోమాట**

ప్రజా సమస్యలను అధికారులు సమన్వయంతో పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. వి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వము ఆదేశాల మేరకు నియోజకవర్గ స్థాయి లో ప్రత్యేక ప్రజా సమస్యల పరిస్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రేపల్లె నియోజకవర్గంలో రేపల్లె మండలం, ఇసుక పల్లి గ్రామంలో శ్రీ భ్రమరాంబ చెన్న మల్లేశ్వర స్వామి వారి పురాణ కాలక్షేప మండపం నందు నిర్వహించిన పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. వి అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. వి మాట్లాడుతూ, ప్రజల నుండి స్వీకరించిన అర్జీలలో కొన్నింటికి ఆయన అక్కడికక్కడే పరిష్కారం చూపారు. మరి కొన్నింటిని సంబంధిత శాఖల అధికారులకు అందజేసి వారి సమస్యలకు వెంటనే పరిష్కారం చూపాలని ఆయన అన్నారు. అధికారులు అర్జీలను నిశితంగా చదివి అర్థం చేసుకొని క్షేత్రస్థాయిలో వారి సమస్యను పరిశీలించి సరియైన పరిష్కారం చూపాలన్నారు. ప్రతి అర్జీ చాలా ముఖ్యమైనదిగా భావించాలని ఆయన చెప్పారు. అధికారులు నిర్వహించే పనులను ఎప్పటికప్పుడు ఆన్లైన్ విధానం ద్వారా ఎక్సెల్ షీట్ లో పొందుపరచాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వి అధికారులకు తెలిపారు. వివిధ శాఖలకు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకుంటూ జిల్లాను ర్యాంకింగ్లో 1 నుండి 3వ స్థానంలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రస్తుతం జిల్లా ఆయా విభాగాలలో ఏ స్థానంలో ఉందో గమనించి ఆస్థానమును మెరుగుపరిచే విధంగా అధికారులు పనిచేయాలని ఆయన తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు మరియు క్షేత్రస్థాయి సిబ్బంది తీసుకునే చర్యలపై వారి పనితనం ఆధారంగా అవార్డులు ఇవ్వడం జరుగుతుందని,అందుకు అధికారులు అవార్డుల కొరకు పోటీ పడుతూ పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి అధికారులకు తెలిపారు. ఈనెల 11వ తేదీన ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ముద్రించిన వాల్ పోస్టర్లు మరియు బ్యానర్లు జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్. వి ఆవిష్కరించారు. జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి విజయమ్మ,రేపల్లె రెవెన్యూ డివిజన్ అధికారి శ్రీదేవి, రేపల్లె డిఎస్పి అబ్దుల్ అజీజ్,జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు మరియు పాల్గొన్నారు.





మనసులో మాట




# టెంపుల్, రివర్ టూరిజంకు మహార్దశ

- **స్వదేశీ దర్శన్ పథకం కింద ఏపీలో బుద్ధిస్ట్ సర్క్యూట్ అభివృద్ధి**
- **కృష్ణా నది తీరాన రివర్ టూరిజం అభివృద్ధికి చర్యలు**
- **పర్యాటకులకు గోవా తరహాలో సౌకర్యాలు**
- **కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త పథకం**
- **అమరావతి రాజధాని అభివృద్ధితోపాటు చారిత్రక ప్రదేశాలకు మహర్దశ**

**దాచేపల్లి, జూలై 9 : ( మనసులో మాట )**

ఏపీలో కృష్ణానది పరివాహక ప్రాంతాన్ని టూరిజం హబ్బుగా ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు వేగవంతం చేసింది. కృష్ణా నది తీరాన ఉన్న ప్రకృతి అందాలు, పర్యాటక ప్రదేశాలు పర్యాటకులకు కనువిందు చేస్తాయి. అదేవిధంగా కృష్ణా నది తీరంలో అనేక చారిత్రక దేవాలయాలు ఉన్నాయి. ఆయా దేవాలయాల చరిత్ర, సంస్కృతి, సాంప్రదాయాలను వెలుగులోకి తీసుకురావడానికి ప్రయత్నాలు ముమ్మరంగా జరుగుతున్నాయి. కృష్ణా నదిలో ముఖ్యమైన ప్రాంతాలలో బోటింగ్ సౌకర్యం కల్పించి పర్యాటకులు ప్రకృతి అందాలను ఆస్వాదించే అవకాశం కల్పించనున్నారు. అదేవిధంగా నవ్యాంధ్ర రాజధాని అమరావతికి బౌద్ధమతంతో ప్రత్యక్ష పరోక్ష సంబంధం ఉండడంతో ఏపీని ప్రపంచ పర్యాటక కేంద్రంగా తయారుచేయాలనే లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర పర్యాటక శాఖలు ఏపీలో బౌద్ధ సర్క్యూట్ ను ప్రముఖ పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారు. అమరావతి రాజధాని ఐకానిక్ గా పిలవబడే ధ్యాన బుద్ధ విగ్రహం అమరావతి దాన్య కటకం లో 125 అడుగుల ధ్యాన బుద్ధ విగ్రహం అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఆంధ్రప్రదేశ్ బౌద్ధ వారసత్వానికి చిహ్నం గా ఉన్న ధ్యాన బుద్ధ విగ్రహం కు ఎంతో ప్రాముఖ్యత ఉంది. కృష్ణా నది ఒడ్డున 4.5 ఎకరాల్లో 2003లో ప్రారంభమై 2015లో పూర్తైన ఈ విగ్రహం ధ్యాన ముద్రలో బుద్ధుని చూపిస్తుంది. ఎనిమిది స్తంభాలు, కమల పునాది అష్టాంగ మార్గానికి ప్రతీకగా ఉంది ఉంది. అడుగుల్లో మూడు అంతస్తుల ప్రదర్శనశాలలు బౌద్ధ కళలను ఆవిష్కరిస్తున్నాయి. రూ.1.85 కోట్లతో ధ్యాన బుద్ధ ప్రాజెక్ట్ అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రణాళికల్లో రాజధాని గేట్‌వేగా అభివృద్ధి చేస్తున్నారు. అమరావతి మహాచైత్య స్తూపంతో కలిసి బౌద్ధ హెరిటేజ్ కేంద్రంగా మారుతోంది. ఈ ప్రాజెక్ట్ సాంస్కృతిక, ఆర్థిక పునరుజ్జీవనానికి దోహదపడుతుంది. బౌద్ధ మతానికి ప్రపంచ ప్రసిద్ధ కేంద్రం. ప్రధానంగా మహాస్తూపం, ధ్యాన బుద్ధ విగ్రహం వంటి స్థలాలు ఉండటంతో ఈ ప్రాంతం ప్రముఖ పర్యాటక ప్రాంతంగా విలసిల్లుతోంది. అమరావతి మహాచైత్య స్తూపం కు ఎంతో చారిత్రక ప్రాముఖ్యత ఉంది. క్రీ.శ. 23 శతాబ్దాల్లో శాతవాహనులు నిర్మించిన ప్రపంచంలోనే అతిపెద్ద స్తూపాలలో ఇది ఒకటి, బుద్ధుని జీవిత శిల్పాలతో

**ధ్యాన బుద్ధ విగ్రహం:**

125 అడుగుల ఎత్తు గల ధ్యాన ముద్రలో బుద్ధ విగ్రహం, పునరుద్ధరణలో ఉంది. అశోకుడు స్థూపాలు నిర్మించాడని చరిత్ర గ్రంథాలు చెబుతున్నాయి. ధరణికోట (ధాన్య కటకం)లో బుద్ధుడు కాలచక్రం బోధించినట్లు ప్రసిద్ధి. ఇటీవల బౌద్ధ ఆనవాళ్లు కూడా బయల్పడ్డాయి. శతాబ్దం నుంచి క్రీ.శ. 3వ శతాబ్దం వరకు శాతవాహనుల కాలంలో నిర్మితమైన ప్రపంచ ప్రసిద్ధ బౌద్ధ చైత్యం గా చరిత్రకారులు పేర్కొంటున్నారు. ఈ మహాస్థూపం వివిధ దశలలో నిర్మాణం జరిగినట్లు చరిత్ర చెబుతుంది మొదటి దశ (క్రీ.పూ. 43 శతాబ్దాలు): అశోకుడికి ముందు చైత్య కేంద్రం ఏర్పడి ఉండటం వల్ల మౌర్యుల కాలంలో ప్రారంభమైంది. రెండవ దశ: అశోకుడు విస్తరించాడని శాసనాలు చెబుతాయి.

**మూడవ దశ (క్రీ.పూ. 1-2 శతాబ్దాలు):**

శాతవాహనులు, నాగార్జునుడు పునరుద్ధరించి శిల్పకళాపు మహోన్నతి సాధించారు. 14వ శతాబ్దం వరకు బౌద్ధం మతం మరుగున పడింది. 1797లో కల్నల్ కోలిన్ మెకెంజీ త్రవ్వి వెలుగులోకి తీసుకువచ్చారు. శిల్పాలు లండన్ బ్రిటిష్ మ్యూజియంలో నేటికీ ప్రదర్శించబడుతున్నాయి.

అమరావతి (ధరణికోట)లో బుద్ధుడు కాలచక్రం ప్రవచించినట్లు పురాణాలు చెబుతున్నాయి. అమరావతి మౌర్యులు, శాతవాహనుల పాలనలో రాజధానిగా (ధాన్యకటకం లేదా ధరణికోట అని పిలిచేవారు) చైనా యాత్రికుడు హ్యూయాన్‌త్సాంగ్ ఈ ప్రదేశ వైభవాన్ని ప్రశంసించాడు. అమరావతి స్తూపం శాతవాహనుల కాలంలో (క్రీ.పూ. 2వ శతాబ్దం నుండి) నిర్మితమైన బౌద్ధ కళలకు చిహ్నం, కృష్ణదేవరాయలు 1517లో ఇక్కడ తులాభారం చేసి పేదలకు బంగారు పంచారని శాసనాలు చెబుతున్నాయి. వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు పాలనలో అమరావతి సంస్థానంగా వృద్ధి చెందింది, అమరలింగేశ్వరస్వామి గుడిని పునరుద్ధరించాడు. 2014 ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత చంద్రబాబు నాయుడు ప్రభుత్వం దీన్ని రాజధానిగా ఎంచుకుంది, తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అమరావతికి పూర్వ వైభవం సాధించే దిశగా ముమ్మర ప్రయత్నాలు జరుగుతున్నాయి.

**ఇప్పుడు అందరి అంగీకారంతో రాజధాని**

ఆంధ్రప్రదేశ్‌లో బౌద్ధ మతానికి సంబంధించిన చారిత్రక ప్రదేశాలను సందర్శించడానికి ముఖ్యమైన బౌద్ధ సర్క్యూట్ (Buddhist Circuit) ప్రాంతాలను గుర్తించారు.

**అమరావతి (పల్నాడు జిల్లా):**

ఇది అత్యంత ముఖ్యమైన బౌద్ధ క్షేత్రం. ఇక్కడ ప్రసిద్ధ మహాస్తూపం ఉంది, ఇది క్రీ.పూ 3వ శతాబ్దానికి చెందినది. ఇక్కడి ధ్యాన బుద్ధ విగ్రహం (125 అడుగులు) ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది. నాగార్జునకొండ : బౌద్ధ దార్శనికుడు, రెండో బుద్ధుడిగా పేరొందిన ఆచార్య నాగార్జునుడు నడయాడిన నేల, 'బుద్ధం శరణం గచ్ఛామి' అని మారు మోగిన ప్రాంతం. ఆగ్నేసియా దేశాలకు బౌద్ధమతాన్ని విస్తరింప చేసిన ప్రాంతం ఆచార్య నాగార్జునుడు ఇక్కడ నివసించినట్లు చరిత్ర చెబుతోంది. ఇది నాగార్జున సాగర్ డ్యామ్ మధ్యలో ఒక ద్వీపంగా ఉంటుంది. ఇక్కడ అనేక స్తూపాలు, విహారాలు ఒక పురావస్తు మ్యూజియం నేటికీ ఉన్నాయి.

**విశాఖపట్నం పరిసర ప్రాంతాలు:**

తొట్లకొండ: సముద్ర మట్టానికి 128 మీటర్ల ఎత్తులో ఉన్న ఈ కొండపై ప్రాచీన బౌద్ధ విహారాలు ఉన్నాయి. బావికొండ: ఇక్కడ బౌద్ధ భిక్షువులు ధ్యానం చేసుకునేవారు. ఇక్కడ బుద్ధుని అస్థికలు ఉన్నాయని నమ్మే స్తూపాలు బయటపడ్డాయి.

**బొజ్జన్నకొండ & లింగాలకొండ:**

సంకరం గ్రామం వద్ద ఉన్న ఈ కొండలపై రాతితో చెక్కబడిన అద్భుతమైన గుహాలయాలు మరియు స్తూపాలు కనిపిస్తాయి.

**ముఖ్య వివరాలు:**

విజయపురి సౌత్, పల్నాడు జిల్లా (ఆంధ్రప్రదేశ్) / నల్గొండ జిల్లా (తెలంగాణ) సరిహద్దు గా ఉంది

ప్రస్తుతం ఉన్న పాత ఎయిర్‌స్ట్రిప్‌ను అప్‌గ్రేడ్ చేసి, వాటర్ ఏరోడ్రోమ్‌గా (సీప్లేన్ల కోసం) కూడా అభివృద్ధి చేసే యోచన ఉంది. నాగార్జునసాగర్ డ్యామ్, విజయపురి సౌత్ ప్రాంతంలో పర్యాటకాన్ని మెరుగుపరచడం దీని ప్రధాన ఉద్దేశం. ప్రస్తుతం, నాగార్జునసాగర్‌కు అత్యంత సమీపంలో విజయవాడ విమానాశ్రయం ఉంది. నాగార్జున కొండ ఆగ్నేయాసియా దేశాలకు బౌద్ధమతాన్ని విస్తరించిన ముఖద్వారం, నాగార్జునుడు తన మలి జీవితాన్ని గడిపిన ప్రదేశం గా చరిత్రలో ఉంది. ఇక్కడ సమీపంలోని అనుపు వద్ద అప్పట్లోనే ఆచార్య నాగార్జునుడు విశ్వవిద్యాలయం నిర్వహించినట్లు చారిత్రక ఆధారాలు నేటికీ ఉన్నాయి. విద్యారంగంలో ఆచార్య నాగార్జునుడు చేసిన కృషికి గుర్తింపుగా గుంటూరు వద్ద ఆయన పేరుతో ఆచార్య నాగార్జున యూనివర్సిటీని ఏర్పాటు చేశారు. అంతేగాక కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న తాజా చర్యలతో కృష్ణా నది తీరం,

# విద్యార్థి దశ నుంచే ప్రకృతి వ్యవసాయంపై అవగాహన పెంపొందించాలి



**గుంటూరు జూలై 10(మనసులో మాట )::-** ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన ఆంధ్రప్రదేశ్ ప్రకృతి వ్యవసాయం విద్యార్థి దశ నుంచే అవగాహన కలిగి ఉండటం అత్యవసరమని జర్మనీకి చెందిన ఫ్యూచర్ ఫార్మింగ్ (Future Farming) సంస్థ ప్రతినిధి జాస్పర్ పేర్కొన్నారు. గుంటూరు జిల్లా వట్టిచెరుకూరు మండలం కోర్నేపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జర్మనీకి చెందిన ఫ్యూచర్ ఫార్మింగ్ సంస్థ ప్రతినిధి జాస్పర్, కెన్యా బృంద సభ్యులతో కలిసి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆరోగ్యకరమైన ఆహారం, ప్రకృతి వ్యవసాయం, పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను వివరించారు. పాఠశాల విద్యార్థులకు పోషకాహారాన్ని అందించడంతో పాటు వ్యవసాయంపై ప్రత్యక్ష అవగాహన కల్పించేందుకు 2,000 చదరపు మీటర్ల విస్తీర్ణంలో "గ్లోబల్ ఫార్మింగ్ స్కూల్" నమూనాను ప్రయోగాత్మకంగా ప్రారంభించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా తొలి దశలో మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జాస్పర్ మాట్లాడుతూ, గ్లోబల్ ఫార్మింగ్ స్కూల్ నమూనా ద్వారా విద్యార్థులు ఆరోగ్యకరమైన ఆహారం ఉత్పత్తి విధానాలను నేర్చుకోవడంతో పాటు ప్రకృతి వ్యవసాయం పట్ల ఆసక్తి పెంపొందించుకుంటారని తెలిపారు. యువత తమకు ఆసక్తి ఉన్న రంగాల్లో నైపుణ్యాన్ని పెంపొందించుకోవడంతో పాటు వ్యవసాయాన్ని కూడా ఒక గౌరవప్రదమైన వృత్తిగా స్వీకరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీమతి రాజకుమారి , రైతు నేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీ ఎడ్లపల్లి వెంకటేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, రైతులు, రైతు సాధికార సంస్థ అకాడమీ సీనియర్ థిమాటిక్ లీడ్ శ్రీ సుధాకర్, రైతు సాధికార సంస్థ సిబ్బంది, స్థానిక ప్రముఖులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చదలవాడ "ప్రజా వేదిక"లో 21 అర్జీల స్వీకరణ



- **తక్షణ పరిష్కారానికి ఎమ్మెల్యే చొరవ**

**నరసరావుపేట జులై 10 (మనసులో మాట)::** ప్రజా సమస్యల పరిష్కారమే మొదటి ప్రాధాన్యత అని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. శుక్రవారం స్థానిక గుంటూరు రోడ్‌లోని శాసన సభ్యుల కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం 'ప్రజా వేదిక' కార్యక్రమాన్ని నిర్వహించారు. నరసరావుపేట శాసన సభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు స్వయంగా ఈ కార్యక్రమంలో పాల్గొని నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి అర్జీలను స్వీకరించారు. పెన్షన్లు, నివేశన స్థలాలు, మౌలిక సదుపాయాలు, శానిటేషన్ వంటి పలు సమస్యలకు సంబంధించి మొత్తం 21 అర్జీలు అందాయి. వాటిలో కొన్ని సమస్యలను ఎమ్మెల్యే తక్షణమే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పరిష్కరించారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, సత్వర పరిష్కారం చూపడమే ప్రజా వేదిక ముఖ్య ఉద్దేశమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవింద బాబు తెలిపారు. మిగిలిన అర్జీలను కూడా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్

**చీరాల జులై 10 ( మనసులో మాట)** ప్రజల సమస్యల ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకే కూటమి ప్రభుత్వం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య తెలిపారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్ నందు ప్రజల నుండి స్వయంగా అర్జీలు స్వీకరించిన సందర్భంలో ఎమ్మెల్యే మాట్లాడారు. నియోజకవర్గంలో ప్రజలు తమ సమస్యలను ప్రజా దర్బార్ ద్వారా పరిష్కరించుకోవచ్చని చెప్పారు. ప్రజా దర్బార్ లో వచ్చిన ప్రతి అర్జీని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకుపోయి పరిష్కరించడం జరుగుతుందని పేర్కొన్నారు. అధికారులు కూడా ప్రజా దర్బార్లో ప్రజలు ఇచ్చిన అర్జీలను పరిశీలించి తక్షణ పరిష్కారం చూపాలని సూచించారు. ఎమ్మెల్యే పాల్గొన్న ప్రజా దర్బార్ కు మొత్తం 20 పైగా



అర్జీలు రాగా వీటిలో ఇంటి నిర్మాణాల కోసం 4 అర్జీలు ఇంటి స్థలాల కోసం 10, పింఛన్ల కోసం 1 ఇతర సమస్యలపై మరో ఐదు అర్జీలు వచ్చాయని తెలిపారు. ఈనాటి కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుద్దంటి చంద్రమౌళి, నాసిక వీర భద్రయ్య, ఏఎంసి చైర్మన్ కౌతరపు జనార్ధన్, చీరాల మండల అధ్యక్షుడు గంజి పురుషోత్తం, జనసేన నాయకులు గూడూరు శివరాం ప్రసాద్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు లలిత ,పట్టణ అధ్యక్షులు సురేష్ , పట్టణ మహిళా అధ్యక్షురాలు దర్శి నాగేంద్రమణి, నాగలక్ష్మి, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటుంది

- **జిల్లా యంత్రాంగం అందుబాటులో ఉండి ప్రజలకు సేవలు అందిస్తుంది**
- **పొందూరు గ్రామంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ రాజాబాబు**
- **సచివాలయంలో సర్ ప్రోగ్రాం పరిశీలన**
- **ఇరిగేషన్ కెనాల్ పరిశీలన, అంగన్వాడి భవనం మరమ్మత్తులు, స్థానిక ఎస్సీ కాలనీలో డ్రైనేజీ పరిశీలన,**
- **నిరుపయోగంగా ఉన్న క్రిస్టియన్ కాలనీలోని ఓవర్ హెడ్ ట్యాంకు పరిశీలన**
- **త్రాగునీటి విషయాన్ని సమీక్షించిన కలెక్టర్**



**టంగుటూరు జులై 10, (మనసులో మాట)** ప్రజలకు ప్రభుత్వం అన్నివేళలా అందుబాటులో ఉంటుందని అదేవిధంగా జిల్లా యంత్రాంగం కూడా అందుబాటులో ఉండి ప్రజలకు అవసరమైన సేవలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి .రాజాబాబు పేర్కొన్నారు. గురువారం రాత్రి టంగుటూరు మండలం పొందూరు గ్రామంలో నిర్వహించిన పల్లె నిద్ర కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులు పలువురు నాయకులు లేవనెత్తి నటువంటి పలు అంశాలను క్షుణ్ణంగా పరిశీలించేందుకు శుక్రవారం ఉదయం గ్రామంలో విస్తృతంగా పర్యటించారు .అందులో భాగంగా కాలనీలో ఇంటింటికి తిరిగి చెత్త ఎప్పుడు చెత్తను చేస్తున్న విధానాన్ని విధంగా కార్మికులు తీసుకుపోతున్న విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఇరిగేషన్ కెనాల్స్, అంగన్వాడి స్కూలు, ఎస్సీ కాలనీ, త్రాగునీటి సమస్యలు, లిఫ్ట్ ఇరిగేషన్( ఎత్తిపోతల పథకం) చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు ఇతరాలను పరిశీలించిన పిదప జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యలు సత్వర పరిష్కార దిశగా పల్లె నిద్ర కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో ప్రధానంగా ప్రభుత్వం అందిస్తున్న పథకాలు వాటి అమలు తీరును ఎప్పటికప్పుడు తెలుసుకోవడమే ప్రధాన ఉద్దేశం అని అదేవిధంగా స్థానిక సమస్యలను ప్రజల సమక్షంలోనే ముఖాముఖి నిర్వహించి తెలుసుకోవడం జరుగుతుందన్నారు. సమస్యల పరిష్కారానికి సంబంధించి జిల్లాస్థాయిలో నిధులతో కూడిన వైతే కన్వర్జెన్స్ ఫండ్స్ ద్వారా చేపట్టడం జరుగుతుందని లేదా పెద్ద మొత్తంలో నిధులు అవసరమయ్యే సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. ఆర్థికేతర సమస్యలను తక్షణమే పరిష్కరించే దిశగా అధికారులను ఆదేశించడం జరుగుతుందన్నారు. మూడు మండలాలను కలిపే కనెక్టివిటీ గల రోడ్డును పల్లె నిద్ర సమయంలో తన దృష్టికి తీసుకొని వచ్చారని క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ పనులు, అంగన్వాడి భవనాలు, త్రాగునీటి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకోవడం తో పాటు ప్రభుత్వంపై అవగాహనను తెలుసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. పొందూరు గ్రామస్తులు సమస్యలను తెలియజేయడంతో పాటు సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు గురించి కూడా ప్రస్తావించడం గొప్ప విషయం అన్నారు. ఈ సందర్భంగా సచివాలయంలో సర్ ప్రోగ్రాం పై తీసుకుంటున్న చర్యలు గురించి ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా చిన్న పాప అక్షయకు పుట్టుకతోటే షుగర్ వ్యాధి బాధపడుతున్న దృష్ట్యా ఉచితంగా ఇన్సులిన్ ను ఇచ్చే విధంగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి చిరంజీవి, డ్వామా పీడీ జోసెఫ్ కుమార్, డిపిఓ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డిఆర్డిఏ పిడి మరియు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏ.ఎం రెడ్డి స్మారక ఫార్మసీ కళాశాల 'ఫైనల్ ఫీస్టా 2026' వీడ్కోలు వేడుకలు

- పరిశోధనలపై దృష్టి పెట్టి దేశ పురోగతిలో భాగస్వాములు కావాలి
- కళాశాల కార్యదర్శి డాక్టర్ అట్లూరి శాంతి శ్రీనివాస్ రెడ్డి



**నరసరావుపేట జూలై 10 (మనసులో మాట)::**

నరసరావుపేట మండలంలోని పెట్లూరివారి పాలెం గ్రామంలో ఉన్న ప్రముఖ విద్యాసంస్థ 'ఏ ఎం రెడ్డి స్మారక ఫార్మసీ కళాశాల' నందు శుక్రవారం నాడు నాలుగవ సంవత్సరం బి.ఫార్మసీ విద్యార్థుల వీడ్కోలు వేడుక 'ఫైనల్ ఫీస్టా 2026' అత్యంత వైభవంగా జరిగింది. తృతీయ సంవత్సరం బి.ఫార్మసీ విద్యార్థులు తమ సీనియర్లకు ఈ వీడ్కోలు విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల కార్యదర్శి డాక్టర్ అట్లూరి శాంతి శ్రీనివాస్ రెడ్డి విచ్చేశారు.ఈ సందర్భంగా శాంతి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విద్యార్థి దశ నుంచే పరిశోధనల పట్ల అంకితభావంతో పనిచేయాలని, తద్వారా తమ భవిష్యత్తును మరింత మెరుగుపరుచుకోవచ్చని సూచించారు. ప్రస్తుతం భారతదేశంలో అనేక రకాలైన ఫార్మా పరిశోధనలు జరుగుతున్నాయని, వాటికి అనుగుణంగా విద్యార్థులు తమ ఆలోచనలను మలుచుకుని రానున్న రోజుల్లో దేశ పురోగతిలో ముఖ్యపాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. తమ కళాశాలలో ఫార్మసీ విద్యను పూర్తి చేసిన విద్యార్థిని విద్యార్థులు దేశ, విదేశాలలో ఎంతో సుస్థిరంగా స్థిరపడినారని, గత 18 సంవత్సరాల నుండి పూర్వ విద్యార్థుల ద్వారా ఎన్నో రకాల సేవా, విద్యా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఆమె తెలియజేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా విచ్చేసిన కళాశాల గ్లోబల్ సెక్రటరీ అట్లూరి మానస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి క్రమశిక్షణ, అంకితభావ అలవర్చుకుని తమ తల్లితండ్రుల ఆశలకు, కలలకు అనుగుణంగా ఎదగాలన్నారు. నాలుగవ సంవత్సరం బి.ఫార్మసీ కోర్సును పూర్తి చేసుకున్న ప్రతి విద్యార్థికి ఏఎమ్ రెడ్డి విద్యాసంస్థల ద్వారా పలు బహుళ జాతి సంస్థల్లో ఉద్యోగ అవకాశాలను అందించడం ఎంతో సంతోషకరమని తెలియజేశారు. అతిథిగా విచ్చేసిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.భార్గవ్ భూషణ్ రావు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు అనుగుణంగా కళాశాలలో అత్యాధునిక ప్రయోగశాలలు, డిజిటల్ క్లాస్ రూమ్‌లు మరియు అన్ని సదుపాయాలతో కూడిన ప్రశాంతమైన కళాశాల ప్రాంగణాన్ని విద్యార్థులకు అందించడం జరిగిందని పేర్కొన్నారు.ఈ ఘనమైన వీడ్కోలు వేడుకల్లో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్. మల్లికార్జున్, డిప్లమా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. కృష్ణా రెడ్డి, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నేడు నకరికల్లు మండలంలో విద్యుత్ నిలిపివేత!

**నకరికల్లు జూలై10(మనసులో మాట)**

నకరికల్లు మండల పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు ఏపీసీపీడీసీఎల్ కీలక సూచన చేసింది. ఈరోజు శనివారం (11 072026) మండలంలోని అన్ని సబ్ స్టేషన్ల పరిధిలో ఉన్న 33 కేవీ, 11 కేవీ లైన్ల, ట్రాన్స్‌ఫార్మర్ల అత్యవసర మరమ్మతులు చేపట్టనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ఈ కారణంగా శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ఏపీసీపీడీసీఎల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (AEE) జి. సుచరిత ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కావున వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి, సిబ్బందికి సహకరించాలని ఆమె కోరారు



# డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవ ర్యాలీ ప్రారంభించిన డాక్టర్ కొత్తపల్లి బాబురావు

**చేబ్రోలు జూలై10(మనసులో మాట)**

మండలం శేకూరు గ్రామంలో ఏర్పాటు చేసిన డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవ ర్యాలీని వేజెండ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కొత్తపల్లి బాబురావు శేకూరులో జెండా ఊపి ప్రారంభించారు . శేకూరు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆరోగ్య సిబ్బంది కలిసి గ్రామంలో డెంగ్యూ అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. ఈసందర్భంగా డాక్టర్ కొత్తపల్లి బాబురావు మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి వైరస్ వలన వస్తుందని కానీ ఒకరి నుంచి ఒకరికి దోమ కాటు వలన వ్యాప్తి చెందుతుందని తెలిపారు. డెంగ్యూని ప్రారంభ దశలో గుర్తించినట్లయితే సులువుగా చికిత్స చేసి పూర్తిగా నయం చేయవచ్చునని ప్రజల సొంత వైద్యము చేసుకొనుట ద్వారా ఈ వ్యాధి ముదిరి ఆసుపత్రిలో చేరే పరిస్థితిని తీసుకొని వస్తుందని తెలిపారు. డెంగ్యూ వ్యాధిలో జ్వరము, తలనొప్పి, కండరాల నొప్పులు, కనుగుడ్ల నొప్పులు, ఒంటిపై దద్దురు ఒంటి లక్షణాలు కనబడతాయని అరుదుగా కొందమందిలో చిగుళ్ల వెంట ముక్కు నుండి రక్తము కారుతుంటుందని



ఈ లక్షణాలు ఎవరికైనా కనిపించినట్లయితే వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిలో తగు పరీక్షలను చేయించుకొని వైద్యాధికారి సలహా మేరకు తగు మందులను ఉచితంగా పొందవచ్చునని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు వజ్జా రామారావు, సోమిశెట్టి సాయిబాబు, కొమ్మిరెడ్డి వెంకటరెడ్డి ,కారుమూరి రాజేంద్రప్రసాద్ , సచివాలయ ఆరోగ్య కార్యదర్శి బాణావత్ నాగేంద్రంభాయ్,యం. యల్.హెచ్ పి.శీలంఅనూష,ఆశాకార్యకర్తలు స్రవంతి, దేవమణి ,బుజ్జి ,ఉమారాణి, సుమతి,విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



# టీసీఎస్ ప్రాంగణ ఎంపికల్లో విజ్ఞాన్స్ లారా విద్యార్థుల సత్తా

- 62 మందికి ప్రముఖ ఐటీ సంస్థలో ఉద్యోగాలు.. రూ.9.09 లక్షల వరకు వార్షిక వేతనం

**చేబ్రోలు జూలై 10 (మనసులో మాట)::**

గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ లారా ఇంజినీరింగ్ కళాశాలలో చివరి సంవత్సరం చదువుతున్న 62 మంది విద్యార్థులు ప్రముఖ బహుళజాతి ఐటీ సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) నిర్వహించిన ప్రాంగణ నియామకాల్లో (క్యాంపస్ ప్లేస్‌మెంట్స్) అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఆకర్షణీయమైన వార్షిక వేతనాలతో ఉద్యోగాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. ఫణీంద్ర కుమార్ శుక్రవారం తెలిపారు.
ఈ సందర్భంగా ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ, ఎంపికైన వారిలో 12 మంది రూ.9.09 లక్షల వార్షిక వేతనంతో ప్రైమ్ రోల్‌కు, 36 మంది రూ.7.09 లక్షల వార్షిక వేతనంతో డిజిటల్ రోల్‌కు, 14 మంది రూ.3.46 లక్షల వార్షిక వేతనంతో నింజా రోల్‌కు ఎంపికైనట్లు వెల్లడించారు. విద్యార్థుల ప్రతిభ, సాంకేతిక నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్, సమస్య పరిష్కార సామర్థ్యాలను గుర్తించిన టీసీఎస్ సంస్థ ఈ అవకాశాలను కల్పించిందని పేర్కొన్నారు.
విభాగాల వారీగా ఎంపికైన వారిలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (సీఎస్ఈ) నుంచి 30 మంది, సీఎస్‌డీ నుంచి 11 మంది, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ (ఏఐఎంఎల్) నుంచి 6 మంది, కంప్యూటర్ సైన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ (సీఎస్ఎం) నుంచి 6 మంది, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ (ఈసీఈ) నుంచి 5 మంది, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ) నుంచి 3 మంది, కంప్యూటర్ సైన్స్ అండ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (సీఏఐ) నుంచి ఒక విద్యార్థి ఉద్యోగాలకు ఎంపికైనట్లు తెలిపారు.
విద్యార్థులు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దేందుకు కళాశాలలో మొదటి సంవత్సరం నుంచే సాంకేతిక విద్యతో పాటు కమ్యూనికేషన్ నైపుణ్యాలు, కోడింగ్, ఆప్టిట్యూడ్, లాజికల్ రీజనింగ్, సాఫ్ట్ స్కిల్స్, మాక్ ఇంటర్వ్యూలు, ప్రత్యేక ప్లేస్‌మెంట్ శిక్షణను అందిస్తున్నామని ప్రిన్సిపల్ వివరించారు. ఈ సమగ్ర శిక్షణ ఫలితంగానే ప్రతి సంవత్సరం ప్రముఖ జాతీయ, అంతర్జాతీయ సంస్థల్లో విద్యార్థులు అత్యుత్తమ ఉద్యోగ అవకాశాలను సాధిస్తున్నారని పేర్కొన్నారు.
ఈ సందర్భంగా విజ్ఞాన్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయులు ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. నాణ్యమైన సాంకేతిక విద్యతో పాటు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను విద్యార్థులకు అందించి, ప్రతి విద్యార్థికి ఉత్తమ ఉపాధి అవకాశాలు కల్పించడమే విజ్ఞాన్ లక్ష్యమని వారు పేర్కొన్నారు.
కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. ఫణీంద్ర కుమార్, వివిధ విభాగాల అధిపతులు, ప్లేస్‌మెంట్ విభాగం ప్రతినిధులు, అధ్యాపకులు పాల్గొని ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను అభినందించి, వారి భవిష్యత్ ఉద్యోగ జీవితంలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# నరసరావుపేటలో ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల ఆత్మీయ సమావేశం



- **పెన్షన్, ఇళ్ల సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావిస్తా**
- **ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు**

**నరసరావుపేట, జూలై 10 (మనసులో మాట)::**
రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ వర్తింపజేయాలని, ప్రభుత్వం తరపున ఇళ్లు నిర్మించి ఇవ్వాలని రానున్న ఆగస్టు అసెంబ్లీ సమావేశాల్లో ప్రశ్నిస్తానని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు హామీ ఇచ్చారు. శుక్రవారం నరసరావుపేట ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల కార్యాలయంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగుల సేవలను కొనియాడారు. ఆర్టీసీ ఉద్యోగులు అంటేనే నిరంతర శ్రామికులు. డ్రైవర్లు, కండక్టర్లు, గ్యారేజ్ కార్మికులుగా వీరు చేసిన కృషి వల్లే నేడు నాలాంటి వారు డాక్టర్లు, ఎమ్మెల్యేలుగా ఎదిగారాని అన్నారు. నేను గుంటూరు మెడికల్ కాలేజీలో చదివే రోజుల్లోనూ తర్వాత ప్రాక్టీస్ పెట్టినప్పుడూ ఆర్టీసీ సిబ్బంది ఎంతో అభిమానంగా నా వద్దకు వచ్చేవారని గుర్తుచేసుకున్నారు. కమ్యూనిస్టు కుటుంబ నేపథ్యం ఉన్న తాను చిన్నప్పటి నుంచే ఉద్యమాల్లో పాల్గొన్నానని, ఆర్టీసీ ఉద్యోగులకు పెన్షన్ సాధన కోసం అనేకసార్లు పోరాడానని తెలిపారు. పోలీసుల కంటే ఎక్కువ కష్టపడే ఆర్టీసీ ఉద్యోగులు పదవీ విరమణ తర్వాత శారీరకంగా, మానసికంగా ఇబ్బందులు పడుతున్నారు. వారు సంతోషంగా జీవించేందుకు పెన్షన్ అవసరమని పేర్కొన్నారు.రానున్న ఆగస్టు అసెంబ్లీ సమావేశాల్లో రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ వర్తింపజేయాలని, ప్రభుత్వం తరపున ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రస్తుతం వస్తున్న రెండు, మూడు వేల రూపాయల పెన్షన్ సరిపోవడం లేదని, కనీసం ఐదు వేల నుంచి పది వేల రూపాయల పెన్షన్ ఇస్తే ఉపయోగకరంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మానవత్వం ఉన్న నాయకుడు. ఆయన దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్తాం. రాష్ట్రంలో సుమారు 36 వేల మంది రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగులు ఉన్నారు. ఉపాధ్యాయులను ఆదుకున్నట్లే వీరినీ ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని డాక్టర్ అరవింద బాబు తెలిపారు. శరీరాన్ని సైతం తాకట్టు పెట్టి ప్రజలకు సేవ చేసిన ఆర్టీసీ ఉద్యోగులను ఎవరూ మర్చిపోలేరు. మీ సేవలు ప్రజాస్వామ్యానికి ఎంతో అవసరమని ఆయన కొనియాడారు.ఈ సమావేశంలో రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగులు పూర్ణచంద్రరావు, వేణు, స్థానిక నాయకులు కపలవాయి విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## సి.యం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



**గుంటూరు, జూలై 10( మనసులో మాట)**
తుళ్ళూరు మండలం వెంకటపాలెం టి.టి.డి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ప్రతిపాదిత రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ శుక్రవారం పరిశీలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి త్వరలో పర్యటించే అవకాశాలు ఉన్న దృష్ట్యా ముందస్తు ఏర్పాట్లను తనిఖీ చేశారు. ముఖ్యమంత్రి పర్యటించే అవకాశాలు ఉన్న కార్యక్రమంపై స్పష్టత రావాలని, తదనుగుణంగా కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. ఎక్కడా ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి వచ్చే రహదారి, బందోబస్తు, పార్కింగ్, తదితర అంశాలపై దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీనివాస రావు, తెనాలి రెవిన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీరమణి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు, ఎం.టి.ఎం.సి కమిషనర్ అలీం భాషా, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తాడేపల్లిలో బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి రాష్ట్ర, జిల్లా స్థాయి రౌండ్ టేబుల్ సమావేశం

- **బేడ బుడగ జంగం కమ్యూనిటీకి ప్రభుత్వం తక్షణమే న్యాయం చేయాలి: రాష్ట్ర అధ్యక్షులు ఎలమర్తి మధు డిమాండ్**
- **కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను నిలబెట్టుకోవాలి.. స్పందించకుంటే రాష్ట్రవ్యాప్త ఉధృత ఉద్యమాలు చేపడతాం: ఎలమర్తి మధు హెచ్చరిక**



**తాడేపల్లి జూలై 10 (మనసులో మాట )::**
తాడేపల్లి పోలకంపాడులోని ఆర్ ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్‌లో బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర, జిల్లా స్థాయి రౌండ్ టేబుల్ సమావేశం అత్యంత ఉత్కంఠభరితంగా జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎలమర్తి మధు మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా ఎస్సీ జాబితాలోని 59 కులాల్లో సీరియల్ నంబర్-9లో ఉన్న బేడ బుడగ జంగం కమ్యూనిటీ గత 18 సంవత్సరాలుగా తీవ్రమైన అన్యాయానికి గురవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. 2008 జూలై 17న జారీ చేసిన జీవో నెం.144 కారణంగా తమ సామాజిక వర్గానికి కుల ధృవీకరణ పత్రాల జారీ నిలిచిపోయిందని, దీనివల్ల ప్రభుత్వ సంక్షేమ పథకాలు, విద్య, ఉద్యోగాలు, ఉపాధి, సంక్షేమ కార్యక్రమాలన్నీ కుల ధృవీకరణ పత్రాలతో అనుసంధానమై ఉండటంతో వేలాది కుటుంబాలు ప్రభుత్వ ఫలాలకు దూరమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. బేడ బుడగ జంగం పేరుతో జంగం కమ్యూనిటీకి చెందిన కొందరు ఎస్సీ సర్టిఫికెట్లు పొందుతున్నారనే అభిప్రాయంతో ప్రభుత్వం జీవో 144ను తీసుకువచ్చిందని, అయితే దాని వల్ల అసలు రాజ్యాంగబద్ధమైన బేడ బుడగ జంగం కమ్యూనిటీ ప్రజలే తీవ్రంగా నష్టపోయారని అన్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు వైఎస్ రాజశేఖర్ రెడ్డి, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి, నారా చంద్రబాబు నాయుడు, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, ప్రస్తుతం నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం వరకు అన్ని ప్రభుత్వాల దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లినా శాశ్వత పరిష్కారం చూపలేదని ధ్వజమెత్తారు. ఈ సమస్య పరిష్కారం కోసం గతంలో తాము 2,510 కిలోమీటర్ల పాదయాత్ర, 3,648 కిలోమీటర్ల సైకిల్ యాత్ర, ఆమరణ నిరాహార దీక్షలు, రిలే నిరాహార దీక్షలు సహా అనేక ఉద్యమాలు నిర్వహించామని తెలిపారు. 2018 మార్చి 27న ఉండవల్లి ప్రజావేదిక సమీపంలో లక్షలాది మందితో భారీ సభ నిర్వహించి అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నుంచి బేడ బుడగ జంగం కమ్యూనిటీకి న్యాయం చేస్తానని హామీ పొందామని గుర్తు చేశారు. 2018లో ఏర్పాటు చేసిన జేసీ శర్మ కమిషన్ నివేదికను ప్రతి ప్రభుత్వం కేంద్రానికి పంపించడం వరకే పరిమితమైందని, పార్లమెంట్ ద్వారా చట్టబద్ధత కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఎన్నికల సమయంలో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, భారతీయ జనతా పార్టీ నాయకులు తమ సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని, యువగళం పాదయాత్ర సందర్భంగా నారా లోకేష్ తాడిపత్రి, నందికొట్కూరు సహా అనేక నియోజకవర్గాల్లో తమ సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కూడా ఈ సమస్యను తన సమస్యగా ప్రకటించారని, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ నాయకులు కూడా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ బేడ, బుడగ జంగం కమ్యూనిటీ సమస్యకు ఇంకా శాశ్వత పరిష్కారం లభించలేదన్నారు. ప్రస్తుతం ఆన్‌లైన్ కులాల జాబితాలో కూడా బేడ బుడగ జంగం పేరు లేకపోవడంతో చిన్నారులు మొదటి తరగతి నుంచి ఉన్నత విద్య వరకు, విద్యార్థులు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉద్యోగాలు, సంక్షేమ పథకాలలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రెడ్ బుక్ గురించి మాట్లాడుతున్న ప్రభుత్వం తమ సమస్యను ఏ బుక్‌లో నమోదు చేసిందో చెప్పాలని ప్రశ్నించారు. తాడిపత్రి, నందికొట్కూరు సహా రాష్ట్రంలోని అనేక నియోజకవర్గాల్లో యువగళం సందర్భంగా నారా లోకేష్‌కు వినతిపత్రాలు అందజేసి సమస్య వివరించామని, అధికారంలోకి వచ్చిన వెంటనే న్యాయం చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో వెంటనే చర్చించి జేసీ శర్మ కమిషన్ నివేదికకు ఆమోదం తెచ్చి పార్లమెంట్ ద్వారా చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ఉండవల్లిలో నిర్వహించిన రాష్ట్ర కమిటీ సమావేశంలో ఉద్యమ కార్యాచరణపై నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. సమస్య పరిష్కారం కోసం విజయవాడ ధర్నా చౌక్‌లో నెల రోజుల పాటు రిలే నిరాహార దీక్షలు నిర్వహించడంతో పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ఎదుట కూడా రిలే నిరాహార దీక్షలు చేపడతామని ప్రకటించారు. అప్పటికీ ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్ర ప్రభుత్వానికి గుర్తుండిపోయేలా మరింత ఉధృతమైన ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. 18 సంవత్సరాలుగా పేద కుటుంబాలు విరాళాలు సేకరించి ఉద్యమాన్ని కొనసాగిస్తున్నాయని, ఇక భరించే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అవసరమైతే ఇంటింటి ముందు పాయిజన్ తీసుకుని నిరసన చేపడతామని, ప్రాణత్యాగానికైనా వెనుకాడబోమని ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు. అయితే ప్రభుత్వం ఉద్యమం ప్రారంభానికి ముందే కేంద్రంతో చర్చించి సమస్య పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. తమకు బీసీ హోదా గానీ, ఇతర రిజర్వేషన్లు గానీ అవసరం లేదని, రాజ్యాంగబద్ధంగా ఎస్సీ జాబితాలో ఉన్న తమ హక్కును మాత్రమే కోరుతున్నామని స్పష్టం చేశారు. మహారాష్ట్ర, కర్ణాటక,తెలంగాణ రాష్ట్రాల్లో బేడ బుడగ జంగం కమ్యూనిటీ ఎస్సీగా గుర్తింపు పొందుతోందని, స్వాతంత్ర్యానికి ముందే ఆంధ్రప్రదేశ్‌కు వలస వచ్చి 2008 వరకు ఇక్కడ కూడా ఎస్సీ ధృవీకరణ పత్రాలు పొందామని వివరించారు. డాక్టర్ బాబాసాహెబ్ Ambedkar రూపొందించిన రాజ్యాంగం కల్పించిన హక్కులను మాత్రమే అమలు చేయాలని, ఈడబ్ల్యూఎస్ లేదా ఇతర ప్రత్యామ్నాయ ప్రయోజనాలు తమకు అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే న్యాయం చేస్తే తాము కూడా సహకరిస్తామని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టే ఉద్యమాలు, వాటి వల్ల ఏర్పడే అన్ని పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని ఎలమర్తి మధు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బేడ (బుడ్గ) జంగం హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇంగువ చిన్న సత్యనారాయణ, మహిళా అధ్యక్షురాలు ఊర లతమ్మ, గుంటూరు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఊర వీరమల్లు, విభూది శ్రీనివాసరావు, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు వెల్లూరి వెంకటేశ్వరరావు, కర్నూల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఇప్పే నాగమల్లి, సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ మొతె గౌరేశ్వరరావు, సిరివాటి సుంకన్న, పదిరే సుంకన్న, బయలు పార్టీ తుకారం, ఇంగువ శ్రీనివాసులు, సిరిగిరి శ్రీనివాసులు, ముగ్గు శ్రీనివాసులు, ఇంగువ పెద్దిరాజు, పేర్ల నాగులు, పేర్ల దుర్గ ప్రసాద్, కప్పరి వెంకటేశు, జాతికర్త నాగేశ్వరరావు, శివలింగాల ఏడుకొండలు, మోతే జమ్మయ్య, అశ్వ నాగప్ప, చిరువాటి వన్నూరు, మాదారం దానప్ప తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేయాలి





- **ప్రజల సంతృప్త స్థాయి పెరిగి తద్వారా అభివృద్ధి సూచికల్లో గుంటూరు జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేయాలి**
- **జిల్లా కలెక్టర్ సాయికాంత్ వర్మ**

**గుంటూరు, జూలై 10(మనసులో మాట )::** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలాలు ప్రతి అర్హులైన లబ్ధిదారునికి చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సాయికాంత్ వర్మ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్లోని విసి హాల్లో పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ విధానం పై ముఖ్య శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించి, వారి సంతృప్తి స్థాయిని మరింత మెరుగుపరిచే విధంగా కార్యాచరణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రతి శాఖ ప్రజలకు నాణ్యమైన సేవలను అందించడంతో పాటు, ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత, జవాబుదారీతనం పాటిస్తే, తద్వారా ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వాసం పెంపొందుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించి, ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వాసాన్ని మరింత పెంచే దిశగా అధికారులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సమర్థవంతంగా అమలు చేసి, అభివృద్ధి సూచికల్లో గుంటూరు జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె విజయ లక్ష్మి, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి బి.వి.రంగా రావు, కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ ఇంజనీర్ ఎం.డి. నజీనా బేగం, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ పి ప్రసూన, జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్,జి జి హెచ్ సూపరింటెండెంట్ డా దుర్గా ప్రసాద్, జిల్లా విద్యా శాఖ అధికారి డా.షేక్ సలీం భాషా, ముఖ్య ప్రణాళిక అధికారి పి.శేష శ్రీ, విద్యుత్ శాఖ పర్యవేక్షక ఇంజనీర్ సి.హెచ్.రమేష్, జిల్లా రిజిస్ట్రార్ శైలజ, జిల్లా పౌర సరఫరాల అధికారి పి.కోమలి పద్మ, స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు సమన్వయ అధికారి మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కార్యాలయాల్లో ఆర్.టి.ఐ ప్రక్రియను పరిశీలించిన ప్రధాన కమిషనర్



**గుంటూరు, జూలై 10 (మనసులో మాట )::** ఆర్టీఐ చట్టం ప్రభుత్వ పారదర్శక పాలనను ప్రజలకు తెలియడానికి రూపొందించిన చట్టమమని, చట్ట ప్రకారం ప్రభుత్వ అధికారులు నిర్దేశిత సమాచారం గడువులోగా ఇవ్వాలని, చట్టాన్ని దుర్వినియోగం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆంధ్రప్రదేశ్ సమాచార కమిషన్ ప్రధాన కమిషనర్ వజ్జా శ్రీనివాస రావు స్పష్టం చేశారు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ సమాచార కమిషన్ ప్రధాన కమిషనర్ గుంటూరు నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం, జిల్లా పరిషత్, జిల్లా విద్యా శాఖ, జిల్లా రిజిస్ట్రార్, జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయాలలో సిటిజన్ చార్టర్, అధికారుల వివరాలతో కూడిన బోర్డ్ లను పరిశీలించి, ఆర్టీఐ చట్టం సెక్షన్ 4 (1)బి ప్రకారం రిజిస్టర్ల నిర్వహణపై పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్, అప్పీలేట్ అథారిటీ అధికారులతో సమీక్షించి, రిజిస్టర్లను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. తొలుత ఆర్టీసి కాలనీలోని వార్డ్ సచివాలయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రధాన కమిషనర్ మాట్లాడుతూ, శుక్రవారం ఆర్టీఐ కమిషనర్లు అందరూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఆర్టీఐ చట్టం 4 (1)బి సెక్షన్ అమలుని నేరుగా పరిశీలించారన్నారు. విజయవాడ, గుంటూరులో పరిశీలించామని, అందులో భాగంగా గుంటూరులో నగరపాలక సంస్థ, ఇతర కార్యాలయాల్లో రిజిస్టర్లు, అనెగ్జలరీలు నిర్వహణ, చట్ట అమలు సంతృప్తికరంగా ఉందన్నారు. వార్డ్ సచివాలయాల్లో కూడా పటిష్టంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించామన్నారు. ప్రభుత్వ పారదర్శక పాలన ప్రజలకు తెలిసేందుకు ఏర్పడిన చట్టాని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, అధికారులు కూడా చట్టపరంగా అర్జీలకు ఇవ్వాల్సిన సమాచారం నిర్దేశిత గడువుకి ముందే ఇవ్వాలని ఆదేశించారు. కొన్ని శాఖలు, విభాగాల్లో లోపాలు గుర్తించామని, ప్రభుత్వ అధికారులు సహకరించాలన్నారు. చట్టంపై ప్రభుత్వ కార్యాలయాల పిఐఓలకు త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా అవగాహన కల్గిస్తామని తెలిపారు. సమాజానికి మేలు చేసేలా ఉండే సమాచారాన్ని కోరే వారికి గడువులోగా ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని, అలా కాకుండా కొందరు చట్టాన్ని అడ్డం పెట్టుకొని అధికారులను ఇబ్బంది పెట్టడం, అమాయక ప్రజలను ఆర్థికంగా ఇబ్బంది పెడుతూ దుర్వినియోగం చేస్తున్నారని గుర్తించామని, అటువంటి వారిపై కమిషన్ కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ జి. సాంబశివరావు, డిప్యూటీ కమిషనర్లు బి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, సిటి ప్లానర్ రాంబాబు, సిఎంఓహెచ్ డాక్టర్ శాంతికళ, ఈఈ విష్ణు, మేనేజర్ బాలాజి బాష, జిల్లా పరిషత్ ఉప ముఖ్య కార్యనిర్వహణ అధికారి సి.హెచ్. కృష్ణ, పిఐఓలు, అప్పీలేట్ అధికారులు పాల్గొన్నారు.

# మైనర్ బాలిక అపహరణ కేసులో

## నిందితుడు అరెస్ట్.. రిమాండ్‌కు తరలింపు



**నకరికల్లు జులై 10, మనసులో మాట.** నకరికల్లు మండలం చల్లగుండ్ల అడ్డరోడ్డు గ్రామానికి చెందిన 14 ఏళ్ల మైనర్ బాలిక అదృశ్యమైన ఘటనలో నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు నకరికల్లు ఎస్ఐ సతీష్ తెలిపారు. ఈ నెల 5న బాలిక ఇంటి నుంచి వెళ్లిపోవడంతో ఆమె తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు తొలుత మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు, అనంతరం బాలికను సురక్షితంగా గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. బాలిక వాంగ్మూలం ఆధారంగా సుర్తని వసంత్ అలియాస్ శ్యామ్ (తండ్రి: మల్లయ్య) మాయమాటలు చెప్పి తనను తీసుకెళ్లినట్లు వెల్లడించడంతో, మైనర్ బాలిక కావడంతో పోక్సో చట్టం, అపహరణకు సంబంధించిన సెక్షన్లు చేర్చి కేసును ఆల్టర్ చేసినట్లు ఎస్ఐ సతీష్ తెలిపారు. శుక్రవారం ఉదయం నకరికల్లు కారంపూడి అడ్డరోడ్డు ప్రాంతంలో నిందితుడిని అదుపులోకి తీసుకుని, చట్టపరమైన చర్యలు పూర్తి చేసి గౌరవ న్యాయస్థానం ముందు హాజరుపరచగా, కోర్టు అతడిని రిమాండ్‌కు పంపినట్లు ఎస్ఐ సతీష్ వెల్లడించారు.

# ఏబీవీపీ 78వ ఆవిర్భావ దినోత్సవం పై అవగాహన



**చీరాల జులై 10 ( మనసులో మాట)** జాతీయ విద్యార్థి దినోత్సవంపై మరియు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) 78వ ఆవిర్భావ దినోత్సవంపై బిజెపి నాయకులు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. శుక్రవారం స్థానిక భారతి కళాశాలలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణంలోని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏబీవీపీ సంఘటనా మంత్రి సాయి మాట్లాడుతూ, 1948లో స్థాపించబడిన ఏబీవీపీ నేటికీ దేశంలోనే అతి పెద్ద విద్యార్థి సంస్థగా విద్యార్థుల హక్కుల పరిరక్షణ, జాతీయ భావజాల వికాసం, విద్యా సంస్కరణలు, సామాజిక సేవా కార్యక్రమాలు, విపత్తుల సమయంలో సహాయక చర్యలు, రక్తదాన శిబిరాలు, పర్యావరణ పరిరక్షణ వంటి అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ సమాజానికి అండగా నిలుస్తోందని తెలిపారు. ఇదే క్రమంలో ఆ పార్టీ స్థానిక నాయకులు డాక్టర్ తాడివలస దేవరాజు మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఏబీవీపీ చేపట్టిన వివిధ ఉద్యమాలు, పోరాటాలు, విద్యా రంగంలో సాధించిన విజయాలు, దేశభక్తి మరియు సేవా భావంతో యువత ముందుకు రావాల్సిన అవసరాన్ని వివరించారు. విద్యార్థులు చదువుతో పాటు సమాజ సేవలోనూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అవగాహన సదస్సులో కళాశాల విద్యార్థులు ఏబీవీపీ లక్ష్యాలు, ఆశయాలు, సేవా కార్యక్రమాల గురించి తెలుసుకున్నారు. ఈనాటి కార్యక్రమంలో శనగపల్లి సురేష్ కుమార్, ఏబీవీపీ పూర్వ నాయకులు బండారుపల్లి హేమంత్ కుమార్ , తడవర్తి చంద్రశేఖర రావు , కొర్నేపాటి మహేష్, చీరాల డివిజన్ ఏబీవీపీ నాయకులు హేమంత్, కే బాలు రెడ్డి , జి . హరీష్, జి.సాత్విక్ , జి .గౌతమ్ కె .సాయి చరణ్ , టి. గౌతమ్ వర్ధన్. , డి .ప్రేమ్ కుమార్ జి .హర్షిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.